ప్రజాశక్తి

ఆదివారం 3 నవంబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

నీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు

- టెరిటోరియల్ నియోజకవర్గాల ఎంపిక పూర్తి
- 22 డిస్ట్రిబ్యూటరీ, ప్రాజెక్టు కమిటీల ఎన్నికలకు కసరత్తు
- ఓటర్ల జాబితాలపై కొనసాగుతున్న ఉత్కంఠ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

నీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. జిల్లాలో మొత్తం 160 నీటి సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. కృష్ణా పశ్చిమ డెల్టా, సాగర్ ఆయకట్టు పరిధిలో 22 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు కూడా ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియకు నోటిఫికేషన్ విడుదల చేశారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల అధికారుల నియామక ప్రక్రియ చేపట్టారు. మరోవైపు టెరిటోరియల్ నియోజకవర్గాలను ప్రకటించారు. వాటిపై అభ్యంతరాల స్వీకరణ సోమవారంతో ముగుస్తుంది. తరువాత ఓటర్ల జాబితాలను ప్రకటించనున్నారు.

పట్టాదారు పాసు పుస్తకం ఉన్న రైతులతో పాటు సిసిఆర్‌సి పొందిన కౌలు రైతులు కూడా ఓటర్లుగా ఉంటారని అధికారులు తెలిపారు. వీరి జాబితాలను సోమవారం ప్రకటిస్తారు. తరువాత 6వ తేదీ నుంచి ఏడో తేదీ వరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. 8న ఓటర్ల జాబితాలకు సంబంధించిన తుది జాబితాలను ప్రకటిస్తారు. వీటిపై ఆర్‌డివోల వద్ద అప్పీలు చేసుకునే అకాశం కల్పించారు. ఆర్‌డివో వద్ద అప్పీలు చేసుకున్న ఫిర్యాదులను ఈనెల 11 నుంచి 12 వరకు పరిష్కరిస్తారు. ఆర్‌డివో స్థాయిలో కూడా అప్పీల్స్ పరిష్కారంలో సంతృప్తి చెందని పక్షంలో నేరుగా కాడా కమిషనర్‌కు ఫిర్యాదు చేసే అవకాశం కల్పించారు. ఈనెల 14లోగా అన్ని అప్పీల్స్‌ను పరిష్కరిస్తారు. ఈనెల 15న నీటి సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ, ప్రాజెక్టు ఎన్నికలకు సంబంధించిన తుది నోటిఫికేషన్లు విడుదల చేస్తారు. 15వ తేదీన నీటి సంఘాల సభ్యులతో ఎన్నికల అధికారులు సమావేశం నిర్వహించి అభిప్రాయాలు కోరతారు. అవసరమైతే 16న ఎన్నికలు నిర్వహిస్తారు. నీటి సంఘాల అధ్యక్షులుగా ఎన్నికయిన వారు డిస్ట్రిబ్యూటరీ కమిటీని ఎన్నుకుంటారు. ఈనెల 19 నుంచి 21 వరకు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు నిర్వహిస్తారు. 22 నుంచి 24 వరకు ప్రాజెక్టు కమిటీకి ఎన్నికలు నిర్వహిస్తారు. 25న ప్రాజెక్టు కమిటీని ఎన్నికను అధికారికంగా ప్రకటిస్తారు.

ఓటర్ల జాబితాపై ఉత్కంఠ

రైతులు, కౌలు రైతుల జాబితాలను అధికారులు సోమవారం ప్రకటించనున్నారు. జాబితాల్లో ఎవరి పేర్లు ఉన్నాయో.. సాంకేతిక కారణాల వల్ల ఎవరివి తొలగించారనే అంశంపై గ్రామాల్లో ఉత్కంఠ నెలకొంది. పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతుకూ ఓటు ఉంటుందని అధికారులు చెబుతున్నా స్థానికంగా అధికార పార్టీ పట్టు నిలుపునకునేందుకు ప్రతిపక్ష మద్దతుదారులను వేర్వేరు కారణాలతో తిరస్కరించే అవకాశం ఉందంటున్నారు. ఆయకట్టు పరిధిలో సాగు భూమి ఉండే ప్రతి రైతు, సాగు చేసే కౌలు రైతుల జాబితాలను అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. అయితే 2015లో మాదిరిగానే చేతులు ఎత్తే పద్ధతిలో ఎన్నికలు జరపాలని యోచిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో రాజకీయంగా ఆధిపత్యం కోసం ప్రతిపక్ష పార్టీలు కూడా పోటీ పడే అవకాశం లేకపోలేదు. ప్రధానంగా టిడిపి, వైసిపి మధ్య కొన్ని చోట్ల పోటీ ఉంటుందని భావిస్తున్నారు. జనసేన కూడా కొన్ని గ్రామాల్లో పోటీకి పట్టుపట్టే అవకాశాలున్నాయి. దీంతో ఓటర్ల జాబితాలు వచ్చిన తరువాత రాజకీయ వాతావరణం వేడెక్కె అవకాశాలు ఉన్నట్టు చెబుతున్నారు.

నూతన డిఆర్‌ఒకు పూలబొకే అందచేస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, తదితరులు

ఓటు నమోదులో ఆటంకాలను పరిష్కరించాలి : కెఎస్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా నూతన డిఆర్‌ఒగా బాధ్యతలు చేపట్టిన ఎన్‌ఎస్‌కె ఖాజావలిని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. క్షేత్రస్థాయి అధికారుల అవగాహన రాహిత్యం వల్ల ఓటు నమోదు కోసం గ్రాడ్యుయేట్ ఓటర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను డిఆర్‌ఒ దృష్టికి తెచ్చారు. ఓపెన్ డిగ్రీ, అటెస్టేసన్, సర్టిఫికెట్స్ మొదలైన అంశాలపై స్పష్టమైన ఆదేశాలిచ్చి ఆటంకాలు తొలగించాలని కోరారు. నిబంధనల ప్రకారం ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకుంటామని డిఆర్‌ఒ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్, నాయకులు జి.వెంకటేశ్వర్లు, సిహెచ్.ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందు, జెవివి జిల్లా కార్యదర్శి బి.ప్రసాద్ పాల్గొన్నారు.

పింఛను సొమ్ముతో ఉద్యోగులు పరారీ

ప్రజాశక్తి-ఈపూరు

సామాజిక పింఛనును లబ్ధిదార్లకు ఇవ్వకుండా ఆ సొమ్ముతో ఇద్దరు సచివాలయ ఉద్యోగులు పరారయ్యారు. ఈపూరు మండలం మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ బి.గోవర్ధన్ నాయక్ తన పరిధిలో 73 మంది లబ్ధిదారులు ఉండగా 34 మందికి పంపిణీ చేశాడు. మిగిలిన 39 మందికి సంబంధించిన రూ.1.76 లక్షలు పంచకుండా, అందుబాటులో లేకుండా పోయాడని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు శనివారం తెలిపారు. తోటి ఉద్యోగులు ఫోన్లు చేసినా స్పందించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎంపిడిఒ కె.ప్రభాకర్‌రావును సంప్రదించగా పరారీ విషయాన్ని ధ్రువీకరించారు. అయితే ఉద్యోగి బంధువు ఒకరు నగదును సమకూర్చారని, ఆ మొత్తాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా రూ.2.30 లక్షల పింఛను సొమ్ముతో గురజాల మండలం తేలుకుట్ల సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ బత్తుల వెంకట నారాయణ పారిపోగా సస్పెండ్ చేస్తున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. వెంకట నారాయణ నుండి నగదు రికవరీ చేసి చట్టపరమైన చర్యలకు అధికారులను ఆదేశించారు.

బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి- మాచర్ల

స్థానిక న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాల బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి వి.భరత్ (18) శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం... అనంతపురం జిల్లా కళ్యాణదుర్గానికి చెందిన భరత్ న్యూటన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో చదువుతూ మరో నలుగురు స్నేహితులతో కలిసి పట్టణంలో అద్దె గదిలో నివాసం ఉంటున్నాడు. శనివారం మామూలుగానే కళాశాలకు వెళ్లిన భరత్ మధ్యలోనే రూమ్‌కు వచ్చేశాడు. రూమ్‌లో ఉన్న హుక్‌నకు ఉరివేసుకునే ముందు ఎవరో స్నేహితుడికి మెసేజ్ పంపించగా అతను దాన్ని మాచర్లలోని భరత్ స్నేహితులకు పంపించాడు. వెంటనే భరత్ స్నేహితులు రూమ్ దగ్గరకు వెళ్లగా అప్పటికే భరత్ ఉరేసుకున్నాడు. మృతుని స్నేహితులు ఈ విషయాన్ని పోలీసులకు, భరత్ తల్లిదండ్రులకు తెలిపారు. తాము వచ్చే వరకు తలుపులు తీయవద్దని మృతుని తల్లిదండ్రులు కోరడంతో పోలీసులు తీయలేదు. మృతుని తల్లిదండ్రులు వచ్చాక వారి సమక్షంలో తలుపులు తీస్తామని, ఆదివారం ఉదయం వైద్యశాలకు తరలిస్తామని చెప్పారు. మాచర్ల అర్బన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాజధాని నిర్మాణానికి సహకరిస్తాం

రాజధాని రైతులతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల భేటీ

మెయిన్‌లో

ఎసిసి భూముల్లో నేటి నుండి ఇళ్ల నిర్మాణం

- సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల బైండోవర్ ఎత్తేయాలి
- నష్టపరిహారం ఇచ్చే వరకూ ఉధృత ఉద్యమం
- అఖిలపక్షరౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులపై బైండోవర్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష కార్మిక సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. కార్మికులకు న్యాయంగా రావాల్సిన నష్టపరిహారం వెంటనే అందజేయాలని, ఆదివారం నుండి ఫ్యాక్టరీ స్థలాల్లో పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని తీర్మానించారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు దశలవారీ పోరాటం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రకాష్ నగర్‌లోని సిఐటియు కార్యాలయం వద్ద శనివారం జరిగిన సమావేశానికి సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు అధ్యక్షత వహించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ కార్మికులను ఇబ్బందులు పెడుతూ యాజమాన్యం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని, వారికి రావాల్సిన రూ.450 కోట్లు మాత్రమే యాజమాన్యాన్ని కోరుతున్నారని గుర్తు చేశారు. ఇప్పటిదాకా పస్తులతో 160 మంది కార్మికులు చనిపోయిన యాజమాన్యం స్పందించకపోవడం దారుణమన్నారు. స్వాతంత్రానికి పూర్వం నెలకొల్పిన ఈ ఫ్యాక్టరీ కార్మికుల శ్రమతో లాభాల్లో గడించిందని అన్నారు. పాలక పార్టీలు 33 ఏళ్లగా కార్మికుల సమస్యను పరిష్కరించకపోవడం

2లో

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంపై ఉద్యోగులకు షోకాజులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలకు ప్రభుత్వ సేవలను నిర్దేశిత గడువులోగా అందించడంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులపై చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పి.శ్రీనివాసులు అన్నారు. తాగునీటి ట్యాప్ కనెక్షన్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యంపై ముగ్గురు ఏఈలు, నలుగురు వార్డు అడ్మిన్ సెక్రెటరీలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. ప్రజల ఆర్జీలను అధికారులు 15 రోజుల్లోగా పరిష్కరించాలని, కానీ కొందరు అధికారులు, కార్యదర్శులు ఎస్‌ఎల్‌ఎ గడువు చేరువగా వచ్చిన తర్వాత కమిషనర్ లాగిన్‌కు పంపుతున్నారని చెప్పారు. ఆర్జీలను ఎస్-ఎల్‌ఎలోపు పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఏఈలు పి.వెంకటేశ్వరరావు, కె.సాంబశివరావు, బి.చైతన్యకు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులు వి.రాంబాబు నాయక్, ఎస్.నాగరాజు, ఎ.వెంకటేశ్వర్లు, ఎన్.వేణుగోపాల్‌రావుకు క్రమశిక్షణ చర్యలు, పెనాల్టి విధింపు ఎందుకు చేపట్టకూడదో మూడ్రోజుల్లో వివరణివ్వాలని ఆదేశించామని తెలిపారు. వివరణ సంతృప్తిగా లేకుంటే సస్పెండ్ చేస్తామన్నారు.

ఇళ్ల మధ్యలో వైన్‌షాప్ వద్దని ధర్నా

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలంలోని కేసానుపల్లి రైల్వే ట్రాక్ సమీపంలో నూతన వైన్‌షాపు ఏర్పాటును వ్యతిరేకిస్తూ గ్రామస్తులు శనివారం రాత్రి రహదారిపై ధర్నా చేశారు. ఇళ్ల మధ్య మద్యం షాపు ఏంటని ప్రశ్నించారు. వైన్ షాప్ సమీపంలో పాఠశాల ఉందని, నిత్యం స్కూల్ విద్యార్థులు వచ్చిపోతుంటారని చెప్పారు. విషయంపై ఉన్నతాధికారులు స్పందించి ఇళ్ల మధ్య షాపును పెట్టనీవ్వొద్దని డిమాండ్ చేశారు.

రోజుకు రెండు గంటల బోధన

ప్రజాశక్తి - క్రోసూరు

వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ఉల్లాస్ కార్యాక్రమంలో ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం సిబ్బందికి శిక్షణిచ్చారు. ఎంపిడిఒ మహేష్‌బాబు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ సభ్యులలో మొదటి విడతగా 390 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి నిర్ణయించామన్నారు. ప్రతి 10 మందికి ఒక వాలంటరీ టీచర్ అంగన్వాడీ కేంద్రంలో రోజుకో 2 గంటల చొప్పున చదవడం, రాయడంతో పాటు డిజిటల్ లిటరసీ, ఫైనాన్సియల్ లిటరసీ, లీగల్ లిటరసీ మొదలైన విషయాలన్నీ బోధిస్తారని వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి పెరుమాళ్లపల్లి కోటయ్య, ఐసిడిఎస్ ఎపిఎం కృపావాణి, వయోజన విద్య సూపర్వైజర్ శిరీష, ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి, ఎంఇఒ ఆఫీస్ నుండి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఎర్రన్నాయుడుకు నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

టిడిపి సీనియర్ నాయకులు ఎర్రన్నాయుడు వర్ధంతి సందర్భంగా శనివారం నరసరావుపేటలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు నివాళులర్పించారు. ప్రజల శ్రేయస్సుకు కృషి చేశారని, నిబద్ధత కలిగిన రాజకీయ నాయకుడని కొనియాడారు.

ఆస్తి పన్ను చెల్లించండి : కమిషనర్

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు కోరారు. శనివారం పురపాలక సంఘ పరిధిలో ఆస్తిపన్ను స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రూ.50 వేల పైన ఉన్న పన్ను బకాయిదారుల దగ్గరకు వెళ్లి పన్నులు చెల్లించాలని కోరారు. ఆస్తిపన్ను రూ.53 వేల చెక్కను రామాటాకీస్ జానీ కమిషనర్‌కు అందచేశారు.

శతాధిక వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - తెనాలి

కొలకలూరుకు చెందిన శతాధిక వృద్ధురాలు ప్రసాదం తిరుపతమ్మ (107) శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఆమెకు ముగ్గురు కుమారులు. ఈమె కుమారుల్లో ఒకరైన ప్రసాదం భాస్కరరావు కొలకలూరు మాజీ సర్పంచ్ కాగా మిగతా ఇద్దరు వివిధ వ్యాపారాల్లో ఉన్నారు. మనుమడు ప్రసాదం సురేష్ మొండి బండ సంఘానికి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం వైసిపి నాయకులుగా ఉన్నారు. తిరుపతమ్మ భర్త ముసలయ్య దాదాపు 98 ఏళ్లు జీవించి పదేళ్ల క్రితం మృతి చెందారు.

ఎసిసి భూముల్లో నేటి నుండి ఇళ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

అన్యాయమన్నారు. సమస్య పరిష్కారం కోసం అన్ని కార్మిక సంఘాలు, కలిసి వచ్చే పార్టీలతో ఉద్యమాన్ని ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్మికులు నివసిస్తున్న నివాస ప్రాంతాల చుట్టూ ఉన్న ప్రజలను కూడా ఈ పోరాటానికి సంఘీభావంగా రావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర నాయకత్వాలు దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను జాతీయ సమస్యగా మలుస్తామని హెచ్చరించారు. రైతు సంఘం నాయకులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు కొనసాగించిన భూ పోరాటం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ టియు నాయకులు డి.రమేష్ మాట్లాడుతూ ఫ్యాక్టరీలో కష్టపడిన వారిలో తమ కుటుంబ సభ్యులు కూడా ఉన్నారని చెప్పి మద్దతు ప్రకటించారు. ఐఎన్‌టియుసి నాయకులు డి.సామెల్, ఎఐటియుసి నాయకులు టి.వెంకటయ్య ఈ పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్ర నాయకత్వాన్ని కూడా ఇందులో భాగస్వామ్యం చేస్తామని చెప్పారు. ఎఐఎఫ్టియు (న్యూ) నాయకులు కె.కోటేశ్వరరావు మాట్లాడుతూ కీలక దశకుచేరుకున్న ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలన్నారు. ఎఫ్‌టియు నాయకులు కె.ఆదినారాయణ మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల పోరాటంలో మొదట నుండి పాలుపంచుకున్నట్టు చెప్పారు. భవిష్యత్తులో కూడా ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడానికి శక్తివంచన లేకుండా కషి చేస్తామని హామీ

ఇచ్చారు. రైతు సంఘం నాయకులు డి.వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ చట్టాలు ఉన్నవాళ్లకి చుట్టాలుగా ఎలా మారుతున్నాయో సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్య ఉదాహరణ అన్నారు. ఫ్యాక్టరీ కార్మికుల పోరాటానికి రూరల్ గ్రామాల నుండి ప్రజల సంఘీభావం తెలియజేయటానికి కృషి చేస్తామని చెప్పారు. ఐద్వా తాడేపల్లి పట్టణ కార్యదర్శి ఎస్.గిరిజ, డివైఎఫ్ఐ నాయకులు డి.విజయబాబు మద్దతను కొనసాగిస్తామని చెప్పారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు బి.వెంకటేశ్వర్లు, జి.సుబ్బారెడ్డి, సిమెంట్ ఫ్యాక్టరీ యూనియన్ కార్యదర్శి కె.స్టీవెన్, కార్మికులు ఎం.ఆశీర్వాదం, బి.అంకయ్య, బి.సూర్యప్రకాష్, పిచ్చయ్య, వై.సుబ్బారావు, ఎస్.కె రహితుల్లా, వి.శాస్త్రి పాల్గొన్నారు.

గుంత కనిపిస్తే ఆ ఫొటో సిఎంకు పంపుతా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - తాడికొండ

మండలంలోని పొన్నెకల్లు గ్రామ గుర్రం వారి మంచినీటి చెరువు వద్ద రహదారి మరమ్మతులను ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ శనివారం ప్రారంభించారు. పనుల విషయంలో అలసత్వం వహించినా, నాణ్యత లోపించినా కాంట్రాక్టర్‌తోపాటు అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడ్డ రోడ్డు -పొన్నెకల్లు రహదారిపై నీరు వృథా అవుతన్నాయని, అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వారానికి ఒకసారి రహదారులను అధికారులు పరిశీలించాలన్నారు. ఎక్కడైనా గుంతలు కనపడితే నేరుగా తానే ఫొటోలు తీసి ముఖ్యమంత్రికి పంపుతానని హెచ్చరించారు. రాజధాని నుండి ఫిరంగిపురం చివర వరకు, జెకెసి కాలేజీ నుండి పొన్నెకల్లు వరకు రహదారి విస్తరణకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పొన్నెకల్లు కల్వర్టు నిర్మాణానికి రూ.కోటిన్నర, తాడికొండ-కంతేరు ప్రధాన రహదారి విస్తరణకు రూ.18.50 కోట్లు ప్రతిపాదనలు పంపించామన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఈ లక్ష్మీనారాయణ, ఏఈ రాజశేఖర్, తహసీల్దార్ నాసరయ్య, ఎంపీడీవో సమతా వాణి, టిడిపి నాయకులు టి.ప్రసన్న, జి.మధుసూదన్‌రావు, జనసేన నాయకులు బి.విజయ్ శేఖర్ పాల్గొన్నారు.

గొడవలు పడితే కేసులు పెడతాం : డీఎస్పీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

శాంతి భద్రతకు విఘాతం కలిగించే వారిపై కేసులు నమోదు చేస్తామని సత్తెనపల్లి డీఎస్పీ ఎం.హనుమంతరావు హెచ్చరించారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడిలోని ముస్లిమ్ పాలెంలో ఇటీవల జరిగిన గొడవల సందర్భంగా గ్రామంలో శాంతి కమిటీని శనివారం రాత్రి ఏర్పాటు చేశారు. గొడవలు జరగకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. గొడవలకు దూరంగా ఉంటామని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. రూరల్ సిఐ పి.శ్రీనివాసరావు, ఎస్ఐ అమీనుద్దీన్ పాల్గొన్నారు.

తెలంగాణ డీఎస్సీలో తెనాలి యువకుని సత్తా

ప్రజాశక్తి - తెనాలి

విద్యతోపాటు, ఉపాధికి అవకాశం ఉన్న మార్గాలను ఎంచుకుని చదవటం కూడా ముఖ్యమేనని ఓ యువకుడు నిరూపించాడు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ నియామకాలలో నాన్ లోకల్ క్యాటగిరిలో రూరల్ గ్రామం కొలకలూరుకు చెందిన మంచికలపూడి గోపీచంద్ సెకండరీ గ్రేడ్ (ఉర్దూ) ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఇటీవల హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు పెద్ద ఎత్తున అభినందన సభ నిర్వహించి, అక్కడి విద్యాశాఖ అధికారులు, మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందించిన సంగతి తెలిసిందే. గోపీచంద్ తల్లిదండ్రులు లలితయ్య, సత్యవతి చిన్నప్పటి నుండి ఉద్యోగ అవకాశాలకు ఆస్కారం ఉన్న కోర్సులను ఎంపిక చేసి పిల్లలను చదివించారు. దీనిలో భాగంగానే గోపిచంద్ తో పాటు కుమార్తెను కూడా ప్రాథమిక విద్యా స్థాయి నుంచి ఉర్దూలో చదివించారు. పది, ఇంటర్లో కూడా ఉర్దూ రెండో భాష ఎంపిక చేసుకుని చదివిన గోపీచంద్, కడపలో ఉర్దూలో డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఎడ్) చదివాడు. తదుపరి మౌలానా అబుల్ కలాం ఆజాద్ యూనివర్సిటీలో ఉర్దూ డిగ్రీ కూడా పూర్తి చేశాడు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీలో నాన్లోకల్ క్యాటగిరి లో పోటీపడి ఉపాధ్యాయ

ఉన్నతాధికారుల నుంచి నియామక పత్రం అందుకుంటున్న గోపీచంద్

కొలువును సొంతం చేసుకున్నాడు. పొరుగు రాష్ట్రంలో నాన్ లోకల్ కేటగిరీలో ఉద్యోగం పొందటమే కాకుండా, ఉర్దూ భాషను ఎంచుకుని చదవడం, లక్ష్య సాధనలో జయకేతనం ఎగురవేయడం పట్ల గోపీచంద్ ను పలువురు గ్రామస్తులు అభినందించారు.

పన్ను చెల్లించకుంటే ట్యాప్ కనెక్షన్‌కు సీల్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు పంచాయతీని డిఎల్‌పిఒ శ్రీనివాసరావు శనివారం తనిఖీ చేశారు. పన్ను వసూళ్లపై సిబ్బందికి ఆదేశాలిచ్చారు. రెండేళ్లుగా ఇంటి పన్ను చెల్లించని వారికి నీటి ట్యాప్ కనెక్షన్ సీల్ వేయాలన్నారు. పన్నులు లేని ఇళ్లను, లైసెన్స్ లేని షాపులను సర్వే ద్వారా గుర్తించాలన్నారు. డ్రెయినేజీలు పూడిక తీయించాలని చెప్పారు. జీతం చాలక ఆరుగురు పారిశుధ్య సిబ్బంది మానుకున్నారని ఇన్‌ఛార్జి కార్యదర్శి షేక్ ఖాజా చెప్పగా రూ.వెయ్యి పెంచి విధుల్లోకి తీసుకోవాలని సూచించారు.

ఎంబిఎ, ఎంఎస్‌సి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నూతనంగా ఆలోచించి ఆవిష్కరణకు నాంది పలకాలని, లక్ష్యం నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కృష్ణవేణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ అవకాశాలపై ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు వివరించారు. సదస్సుకు హాజరైన హైదరాబాద్ శివ శివాని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ డైరెక్టర్ ఎస్.వి రమణారావు మాట్లాడుతూ మేనేజ్మెంట్ కోర్సులపై అవగాహన కల్పించారు. ఎటువంటి ఉద్యోగాలు వస్తాయి, నైపుణ్యతను ఎలా అభివృద్ధి చేసుకోవాలో వివరించారు. ప్రొఫెసర్ సుభాష్‌తేజ్ మాట్లాడుతూ డేటా సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటర్ టెక్నాలజీ ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది ఎం.ఆర్.కె. సతీష్ బాబు, ఎస్‌కె సర్దార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆళ్ల నాగేశ్వరరావుకు మరో పురస్కారం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన కవి, రచయిత, ఆర్టీసీ కండక్టర్ ఆళ్ల నాగేశ్వరరావు, హైదరాబాద్‌కు చెందిన హృదయ భారతి చారిటబుల్ ట్రస్ట్ సాహితీ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 8వ తేదీనఆ సంస్థ వార్షికోత్సవం, స్వర్ణపుష్పం మాసపత్రిక పుష్కరోత్సవాల సందర్భంగా కళా నిలయం సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్‌లో పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు.

ఇతర విధుల్లో ఉన్న ప్రజారోగ్య కార్మికుల్ని పారిశుధ్య పనుల్లోనే ఉంచాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో ప్రజారోగ్య కార్మికులు పారిశుధ్య పనులు కాకుండా ఇతర విధుల్లో ఉంటే తక్షణం వారిని ఆయా శానిటరీ డివిజన్లలో పారిశుధ్య విధులు కేటాయించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ నాజ్ సెంటర్, నల్లచెరువు మస్టర్ పాయింట్లను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత కార్మికులు, కార్యదర్శుల హాజరు రిజిస్టర్లను తనిఖీ చేసి, మాట్లాడుతూ నగరంలో ప్రజారోగ్య కార్మికులు పారిశుధ్య పనులు కాకుండా ఇతర విధుల్లో ఉంటున్నారని, అటువంటి వారిని తక్షణం ఆయా డివిజన్లలో పారిశుధ్య విధులు కేటాయించాలని శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. అనంతరం నల్లచెరువు రిజర్వాయర్లో తాగునీటిలో క్లోరిన్‌శ్యాంపిల్ పరిశీలించారు. పర్యటనలో శానిటేషన్ ప్రత్యేక అధికారులు డి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఎస్ ఆయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసినా ఓడిపోయాం

డైమండ్‌బాబు పదవీ స్వీకార సభలో విడదల రజని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి పాలనలో ప్రజలకు మేలు చేసినా ఓడిపోయామని మాజీ మంత్రి విడదల రజని అన్నారు. స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శుక్రవారం రాత్రి జరిగిన నగర వైసిపి అధ్యక్షులుగా వనమా బాల వజ్రబాబు (డైమండ్ బాబు) ప్రమాణ స్వీకార సభలో ఆమె మాట్లాడారు. తమ హయంలో విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేశామన్నారు. వైద్యరంగంలో సంస్కరణలు అనేక పేద కుటుంబాలకు మేలు చేశాయి. ఆరోగ్యశ్రీలో సంస్కరణలు , ఫ్యామిలీ డాక్టర్ , ఆరోగ్య సురక్ష , వంటి పథకాలు పేదలకు శ్రీరామరక్షగా నిలుస్తాయన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్యరంగాన్ని విస్మరిస్తోందన్నారు. ఆరోగ్యశ్రీని దెబ్బతీసిందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం లేదు.. .ఆరోగ్య సురక్ష ఊసే లేదన్నారు. 17 మెడికల్ కళాశాలలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు జరిగినా, ప్రజా వెల్లువ వచ్చి తీరుతుందన్నారు. తాము ఏ రకంగా ఓటమిపాలయ్యామో, అదే స్థాయిలో విజయం సాధించి తీరతాం అన్నారు. చంద్రబాబు హయాంలో ఎమ్మెల్యేల అవినీతి పరాకాష్టకు చేరిందన్నారు. మద్యం, ఇసుకలో దోపిడీ జరుగుతుం దన్నారు. రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితి లేదన్నారు. జమిలీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపి అధికారంలోకి వస్తుందన్నారు. మళ్లీ జగన్ సిఎం అవుతారని అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా, జగన్మోహన్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాలు చేశారని తెలిపారు. గత ఎన్నికల్లో ప్రతిపక్షాల దుష్ప్రచారమే మన ఓటమికి కారణం అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా కార్యకర్తలు పోరాడాలన్నారు. మరో రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ గుంటూరు నగరంపై డైమండ్ బాబుకి పూర్తిస్థాయి అవగాహన ఉందన్నారు. గత ఎన్నికల్లో వైసిపికి 40 శాతం ఓట్లు వచ్చాయన్నారు. టిడిపి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న భ్రమలు తొలగిపోయాయని, వాస్తవ పరిస్థితులు అర్థం అవుతున్నాయని, రానున్న ఎన్నికల్లో పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, ఎల్.అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, మర్రి రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అన్నాబత్తుని శివకుమార్, నంబూరి శంకర్రావు, మేయర్ కావటి మనోహర్ నాయుడు, నియోజకవర్గం సమన్వయ కర్తలు బాలసాని కిరణ్, అంబటి మురళి, నూరు ఫాతిమా, డి.వేమారెడ్డి, మండేపూడి పురోషత్తం, పలువురు నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విడదల రజని

సహన కుటుంబానికి రూ.10 లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రాష్ట్రంలో స్త్రీలపై జరుగుతున్న అఘాయి త్యాలు, పార్టీ పేరుతో అమాయకులపై జరుగుతున్న హింసాఖాండలపై రాష్ట్ర ముఖ్య మంత్రి బాధ్యత వహించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని వైసిపి గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబు అన్నారు. ఇటీవల తెనాలి హయ్యర్ పేటకు చెందిన మధిర సహన కుటుంబ సభ్యులను శనివారం తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్‌తో కలసి ఆయన పరామర్శి ంచారు. కొల్లిపర మండలం వల్లబాపురంకు చెందిన టిడిపి అనుచరుడు రాగి నవీన్ చేతిలో బ్రెయిన్ డెడ్ కు గురై మృతిచెందిన సహన భౌతికకాయాన్ని సందర్శించి, కుటుంబసభ్యుల్ని జగన్మోహన్ రెడ్డి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి అదే రోజు పార్టీ తరపున రూ 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించిన విషయం తెలిసిందే. తెనాలి మున్సిపల్ ఛైర్పర్సన్ తాడిబోయిన రాధిక, అలాగే పార్టీ శ్రేణులతో కలసి సహన కుటుంబ సభ్యులకు రూ 10 లక్షల చెక్కును రాంబాబు అందజేశారు. రాష్ట్రంలో స్త్రీలపై జరుగుతున్న అరాచకాలపై చంద్రబాబు నాయుడు పూర్తి బాధ్యత వహించాలని రాంబాబు మండిపడ్డారు. ఘటన జరిగి రోజులు గడుస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెూమ్ మంత్రి వనిత పరామర్శించకపోవడం శోచనీయమన్నారు. సహన కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకోవాల్సిన ప్రభుత్వం తూతూ మంత్రంగా వ్యవహరించడం పట్ల మండి పడ్డారు. కేవలం రూ 10 లక్షలు ప్రకటించి చేతులు దులుపుకోవడం పలు విమర్శలకు తావిస్తుందని తెనాలి మాజి ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. సహన హత్య కేసులో రౌడీ షీటర్ నవీన్ కు సహకరించిన అనుమానితులను వెంటనే కోర్టు ముందు హాజరు పరచాల న్నారు. శవ పంచనామా రిపోర్టులను ప్రామాణికంగా తీసుకుని నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు.

సహన కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న అంబటి రాంబాబు, అన్నాబత్తుని శివకుమార్

పురుగు మందు తాగి ఆత్మహత్య

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన సత్తెనపల్లి మండలం లక్కరాజు గార్లపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన గూడూరి పుల్లారావు (40) పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పుల్లారావు మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవ పడుతున్నాడు. ఈ క్రమంలో పుల్లారావు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు . మృతునికి భార్య ప్రభావతి, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి గాయాలు

ప్రజాశక్తి- వెల్దుర్తి

మాచర్ల పట్టణ శివారులోని మండాది రహదారిలో వెల్దుర్తి మండలం మండాది గ్రామానికి చెందిన వృద్ధునికి రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోయాయి. గ్రామానిక చెందిన సబ్బుసాని పాపిరెడ్డి మండాదికి కారులో వస్తున్నాడు. ఎదురుగా అకస్మాత్తుగా వచ్చిన వాహనాన్ని తప్పించేందుకు కారు డ్రైవర్ బ్రేక్ వేయడంతో కారులో ముందు కూర్చున్న పాపిరెడ్డికి తీవ్ర గాయాలు పాలయ్యాడు. రెండు కాళ్లు ఫ్రాక్చర్ అయ్యాయి. మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట పంపించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దర్శకులు అర్జునరావును సత్కరిస్తున్న వాసుదేవరావు, మస్తానయ్య తదితరులు

ఆకట్టుకున్న 'ప్రేమశిఖరం' పద్య నాటకం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బందావన్ గార్డెన్స్, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై శనివారం ప్రదర్శించిన 'ప్రేమ శిఖరం" పద్య నాటకం నాటక రసజ్ఞులను ఆకట్టుకుంది. ఈ నాటికను పద్యనాటకరత్న చిట్టిప్రోలు వెంకటరత్నం రచన చేయగా, సిహెచ్ జయప్రభ నిర్వహణలో నంది అవార్డు గ్రహీత, ప్రముఖ నాటక దర్శకులు మామిడాల అర్జున్‌రావు దర్శకత్వంలో హైదరాబాదు నవక్రాంతి కల్చరల్ అసోసియేషన్ వారు ప్రదర్శించారు. కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య ప్రసంగించారు. డమరుకం లలితకళా సమితి ఆధ్వర్యంలో దర్శకులు అర్జున్‌రావును 'రంగస్థల నాటకాగ్రేశ్వర' బిరుదుతో సత్కరించారు. సభకు గన్నే వాసుదేవరావు అధ్యక్షత వహించగా, వి.మల్లికార్జునాచారి, వి.ఎన్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL SMALL CAUSES II COURT AT CHENNAI
M.C.O.P.No.2895 OF 2023
Banthu Malla Reddy S/o.Raghava Reddy, 1-365, Srinagar, Ramapuram, Guntur, Andhra Pradesh District-522414. **...Petitioner**
Vs
1.Vadisala SubbaReddy, S/o.Pedda Appireddy,
2.The Manager, ICICI Lombard General Insurance Co,Ltd., **...Respondents**
TO
Vadisala SubbaReddy, S/o.Pedda Appireddy, 4-315, Main road, Dachepalli, Nadikundi,Dachepalli, Palnadu, Andhra Pradesh -522414
Sir,
The above MCOP was filed by the Petitioner against you before the Small Causes II Court Chennai and ordered notice to you returnable by 26.11.2024, Please take notice that the above MCOP case was posted on 26.11.2024 for your appearance and appear on that day at 10.30 AM either in person or through your counsel, failing which the matter will be called in your absence and decided on merits.
R.VETRIVEL, B.A., B.L.,
ADVOCATE,
Chennai-600001

COURT NOTICE
మహారాజశ్రీ మంగళగిరి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టులో
I.A.No:804 / 2019 & I.A.No: 805 / 2019, I.A.No:5/2020 & I.A.No:6/2020 in O.S.No: 156/2018
బిట్వీన్:
దుగ్గింపూడి సావిత్రి, ...పిటీషనరు/వాది
మరియు
దేవరపల్లి సామ్రాజ్యం మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు/ ప్రతివాదులు
టు,
R-1/D-1: దేవరపల్లి సామ్రాజ్యం, భర్త.నారప రెడ్డి, సుబ్బా రెడ్డి నగర్, మిర్చి యార్డు దగ్గర, గుంటూరు.
R-4/D-4:కల్లం వీరా రెడ్డి, తండ్రి.చెన్నా రెడ్డి,నివాసం:18-40-42, లూస్ సెంటర్ రోడ్డు,సంగడిగుంట,గుంటూరు.
R-6/D-6:కల్లం రత్తమ్మ,భర్త.అట్ల హనుమంత రెడ్డి, సుబ్బా రెడ్డి నగర్, మిర్చి యార్డు దగ్గర, గుంటూరు.
R-13/D-13:గురవా రాధ,భర్త.వెంకటేశ్వర రెడ్డి,ఫిరంగిపురం(గ్రామము మరియు మం.), గుంటూరు జిల్లా.
R-15/D-15:అట్ల రత్తమ్మ,భర్త.అట్ల హనుమంతా రెడ్డి,
R-16/D-16:అట్ల వెంకటేశ్వర రెడ్డి, తండ్రి. హనుమంతా రెడ్డి, సుబ్బా రెడ్డి నగర్,అంకిరెడ్డి పాలెం,మిర్చియార్డు ప్రక్కన, గుంటూరు, గుంటూరు జిల్లా.
R-17/D-17:అట్ల శ్రీనివాస రెడ్డి, తండ్రి. హనుమంతా రెడ్డి,
R-15 to R-17 are R/o. సుబ్బా రెడ్డి నగర్,అంకిరెడ్డి పాలెం, మిర్చియార్డు ప్రక్కన,గుంటూరు,గుంటూరు జిల్లా.
పై నెంబరు దావాలోని ఐ.ఏ.804/2019 & 805/2019 పిటీషన్లులలో ఆర్-4, ఆర్-6, ఆర్-13 మరియు ఐ.ఏ. నెం.5/2020 & 6/2020 పిటీషన్లలో ఆర్-4, ఆర్-6, ఆర్-13, ఆర్-15,ఆర్-16 & ఆర్-17 రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు/సమన్లు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరువేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది:13-11-2024న ఉ.గం.10-30ని.**లకు పైతెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది. (శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:13-11-2024.
శ్రీమతి యం. చారులత,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,7/1 అరండల్ పేట,గుంటూరు.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషినల్ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ గారి కోర్టులో...
IA 357/2023 IN OS 70/2016.
Between:
పాములపాటి శ్రీనివాస్ ...వాది/పిటీషినర్
And
జొన్నకూటి రత్న కుమారి(డైడ్) అండ్ 3 అదర్స్. ... రెస్పాండెంట్స్/ప్రతివాది
To,
R3) పల్లి వినీత్ S/o జీవన్ కుమార్,
R4) పల్లి శ్రవణ్ S/o జీవన్ కుమార్,
R3 and R4 R/o House No. 5-59-4/A, వార్డ్ నెం.5, 5th లైన్, కోబాల్ట్ పేట్, గుంటూరు పట్టణం, గుంటూరు జిల్లా.
పై నంబర్ దావాలో ప్రతివాది పైన విక్రయ అగ్రిమెంట్ సెల్ తాలుకు దావా దాఖలు చేయగా ది. 13-10-2017న వాది కోర్టుకు హాజరు కాలేనందున సదరు దావాను కోర్టు వారు dismiss for default చేసినారు. సదరు dismissal order dt.13-10-2017 ను set aside చేయ నిమిత్తం U/O 9 rule 9 దాఖలు చేయగా సదరు పిటీషన్ లో కోర్టు ద్వారా రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసు పంపించిననూ ముట్టనందున శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం సబ్సిట్యూట్ సర్వీస్ ద్వారా పేపరు పబ్లికేషన్ నిమిత్తం ది. 20-11-2024వ తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజున ఉదయం 10:30 ని.లకు మీరు స్వయంగా కానీ లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల ఎక్స్‌పార్టీ చేసి మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా ది:20-11-2024
ఇట్లు
పంగులూరి అంజనేయులు చౌదరి,
అడ్వకేట్, నరసరావుపేట,
సెల్ నెం. 9849314557.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.A. 1970/2023 in O.S. 315/2023
బిట్వీన్:
Talluri Siva Kumar
S/o Gurunadham, Vemuru and another .... పిటీషనర్ / వాది
ఎదిరి
Payardha Naga Raju and others .... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
To,
R30 : Pabbisetty Jagan Mohan Rao, S/o Rathaiah, D.No. 8-20, Vemuru Village & Mandal.
పై నెంబరులో పిటీషనర్ మీపై సదరు కోర్టులో I.A. 1970/2023 పిటీషను దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 14-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 14-11-2024
బి.విజయకుమార్,
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ నెం. : 9010201029.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.A. 171/2024 in I.A. 10/2016 in O.S. 86/2011
బిట్వీన్:
Alapati Mariyamma .... పిటీషనర్ / వాది
ఎదిరి
Perakalapudi Emiliyamma (died) and others .... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
To,
R5 : Bekameka Santosham, W/o late Koteswara Rao, Luthern Church area, Kolluru Post & Mandal.
పై నెంబరులో పిటీషనర్ మీపై సదరు కోర్టులో ఫైనల్ డిక్రీలో I.A. 171/2024 పిటీషను దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 11-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 11-11-2024
వి.బి.సుమంత్,
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్,
తెనాలి.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL SMALL CAUSES II COURT AT CHENNAI
M.C.O.P.No.1199 OF 2024
Minor Aalla Jai Surya Reddy, S/o. Aalla Rajasekhar Reddy, Rep by her Natural guardian & mother Mrs. Sandhya Alla W/o. Aalla Rajasekhar Reddy 1-326, Srinagar, Ramapuram, Guntur, Andhra Pradesh District-522414 **...Petitioner**
Vs
1. Vadisala Subba Reddy, S/o.Pedda Appireddy, 4-315, Main road, Dachepalli, Nadikundi, Dachepalli, Palnadu, Andhra Pradesh -522414
2.The Manager, ICICI Lombard General Insurance Co.Ltd., No.84 & 85, 1st Floor, Arihant Plaza, ECR Road, Lottupalayam, Pondicherry-605008 **...Respondents**
TO
Vadisala SubbaReddy, S/o.Pedda Appireddy, 4-315, Main road, Dachepalli, Nadikundi, Dachepalli, Palnadu, Andhra Pradesh -522414
Sir
The above MCOP was filed by the Petitioner against you before the Small Causes II Court Chennai and ordered notice to you returnable by 22.11.2024, Please take notice that the above MCOP case was posted on 22.11.2024 for your appearance and appear on that day at 10.30 AM either in person or through your counsel, failing which the matter will be called in your absence and decided on merits.
ANUSARALA, B.A., B.L.,
ADVOCATE, Chennai

ఎఎం రెడ్డి ఇంజినీరింగ్‌లో కెరీర్ గైడెన్స్‌పై సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భవిష్యత్తు ఇంజినీర్ల సాధికారత కోసం నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెంలోని ఎఎం.రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం కెరీర్ గైడెన్స్ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ టెక్నికల్ అనలిస్ట్ (యుఎస్ఎ) కరణం శ్రీనివాస్ హాజరై విద్యార్థులకు కెరీర్‌లో ఎలా ముందుకు వెళ్లాలో వివరించారు. గ్లోబల్ ఐటీ రంగంలో ఉన్న అవకాశాలు, విద్యార్థులు ఎలా ఉపయోగించుకోవాలి, ఐటీ రంగంలో ఉన్న అవకాశాలు, అభ్యున్నతి మార్గాలు నైపుణ్యాలను ఎలా అలవర్చుకోవాలో చెప్పారు. ఐటీ రంగంలో ఉన్న సవాళ్లు, అవకాశాలను విశదీకరించారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు జీవితంలో ఎప్పుడూ ప్రయత్నించడం ఆగకూడదని, ఉన్నత లక్ష్యాలను సాధించడంలో అంకిత భావంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్ మల్లికార్జున్, డిప్లొమా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అక్రమ డ్యూటీలు రద్దు చేయాలి

సమస్యల పరిష్కారం కోసం రేపు విఆర్‌ఎల ధర్నా

ప్రజాశక్తి - పెదకూరపాడు

తమకు నిబంధనలకు విరుద్ధంగా వేసిన డ్యూటీలను రద్దు చేయాలని విఆర్‌ఎలు కోరారు. ఈ మేరకు గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో తహశీల్దార్ దానియేలుకు శనివారం వినతిపత్రం ఇచ్చారు. పే స్కేల్ అమలు చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించాలని, అర్హులైన వారికి వీఆర్వో గా ప్రమోషన్లు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న నైట్ వాచ్మెన్, అటెండర్, రికార్డ్ అసిస్టెంట్, డ్రైవర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై నరసరావుపేటలోని కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్, మండల ప్రధాన కార్యదర్శి ఖాసిం, జాయింట్ సెక్రెటరీ ఏడుకొండలు, సుశీల, రామారావు, ప్రసాద్, శ్రీను, వీఆర్ఏలు పాల్గొన్నారు.

ప్రమాద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బానాయుడు, ఎస్ఐ అనిల్ తెలిపారు. మండలంలోని కోమటినేనివా రిపాలెంలో బస్‌స్టాప్ సెంటర్ వద్ద రోడ్డుకు ఇరువైపులా ప్రమాద హెచ్చరిక బోర్డులను ఎస్ఐ అనిల్‌తో కలిసి శనివారం ఏర్పాటు చేయించారు. వాహనదారులు ఎవరైనా అతివేయంగా నడిపినా లేదా మద్యం సేవించి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మందులు కొట్టినా మార్పు లేదు

వరిపైరుకు ఎండాకు తెగులు - దిగుబడిపై రైతుల్లో దిగులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి పైరులో ఎండాకు తెగులు సోకింది. వానకాలం పంటలో సాధారణంగా వరి పైరుకు చీడపీడలు ఆశించడంతో దిగుబడులు తగ్గి రైతులు అధికంగా నష్టపోయే అవకాశం ఉంది. పల్నాడు జిల్లాలో సాధారణంగా రైతులు అత్యధికంగా వరి, మిర్చి, పత్తి మొక్కజొన్న సాగు చేస్తుంటారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభం నుండి వర్షాలు అనుకూలించడంతో అనుకున్న దానికంటే ఎక్కువ మొత్తంలో రైతులు వరి సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రధానంగా జేజిఎల్-384తో పాటు జేజిఎల్ ఇతర రకం వరి సాగు చేశారు. వరి పొలాలు పొట్ట, ఈనే దశలో ఉన్నాయి. ఈ సమయంలో తాటాకు తెగులు, పండు తెగులు సోకి వరి ఆకు చివర్లు ఎండిపోతున్నాయి. వీటిని అదుపు చేసేందుకు రైతులు మోతాదుకు మించి మందులు పిచికారి చేశారు. అయినా ఫలితం కనిపించడం లేదు. ఈ క్రమంలో తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ పలు సూచనలు చేస్తున్నారు.

దిగుబడి తగ్గే అవకాశం

కనికుట్ల సాయిబాబు, కౌలురైతు పాలపాడు, నరసరావుపేట మండలం.

వరి నాట్లు ప్రారంభం నుండి అధిక వర్షాల వల్ల పైరు అంతంతమాత్రంగానే దుబ్బు కట్టింది. ఇప్పుడు పైరు పొట్ట, ఈనే దశలో ఉండగా తాటాకు తెగులు సోకింది. ఎన్ని మందులేసినా అదుపులోకి రాలేదు. దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశాలున్నాయి.

ఫుట్‌బాల్ ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 బాల బాలికల ఫుట్ బాల్ జిల్లా జట్ల ఎంపికలు నందిగామ జెడ్‌పి పాఠశాలలో శనివారం జరిగాయి. ఎంపికలకు జిల్లా నలుమూలల నుంచి 110 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఎంపికలను అండర్-19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి.నరసింహారావు పర్యవేక్షించారు. ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 8 నుండి 10 వరకు సత్తెనపల్లిలో జరిగే 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొంటారని జి.నరసింహారావు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు హాజరవగా పిఇటిలు ఎల్.పిచ్చయ్య, బి.అనీల్ దత్తా నాయక్, కె.సునీత, యు.సత్యవతి, షేక్ పెద్ద కరీముల్లా పాల్గొన్నారు.

బాలుర జట్టు : డి.సాయి కుమార్, ఎం.ముఖేష్, వై.కార్తీక్, వి.విల్ స్మిత్, ఎ.గోపి సందీప్, జె.మోజేష్, ఎ.స్టాలిన్, ఎ.ఐజాక్, ఎస్.రేవంత్, జి.గిరిప్రతాప్, పి.యాసిన్ ఖాన్, షేక్. ఆరిఫ్, జి.ప్రదీప్, షేక్ ఫరీద్, డి.అనేష్, కె.నరేష్, ఎం.రిషి, స్టాండ్ బైలుగా పి.వేణుగోపాల్, షేక్ కాజా మొహిద్దీన్, పి.కిరణ్ కుమార్, ఎం.వినయ్ తేజ, షేక్.జుబేర్.

బాలికల జట్టు : ఎల్.శివదుర్గ, కె.వెంకట త్రివేణి, జి.శ్రీలక్ష్మి, సిహెచ్.జ్ఞానశ్రీ అర్చన, బి.అఖిల, కె.కారుణ్య, ఒ.దీవెన, వి.మౌనిక, టి.యామిని, ఎం.నవ్య, ఎం.అమ్ములు, ఎం.పవిత్ర పావని, కె.హేమ రాజేశ్వరి, జి.సౌజన్య, డి.కోమలి, ఎం.శ్రీలక్ష్మి మహేశ్వరి, కె.బ్లేస్సి, ఎన్.రమ్య, స్టాండ్ బైలుగా కె.రాజ్యలక్ష్మి, యన్.షబానా, బి.లావణ్య, జి.కుసుమ ఎంపికయ్యారు.

క్రీడల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పెదకూరపాడు

రాష్ట్ర స్థాయిలో జరిగే పాటల పోటీలకు 12 మంది విద్యార్థులు ఎంపికైనట్లు స్థానిక శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుప్తా కవిత రాములు శనివారం తెలిపారు. అండర్-14 వంద మీటర్ల రన్నింగ్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థిని గుండ హన్సిక, కబడ్డీ అండర్-14లో చేజర్ల సానియా ముస్కాన్, అండర్-17లో గురజాల పూజిత, దూళ్ల బ్రహ్మం, వాలీబాల్ అండర్-17లో సాదినేని నేహా, పమిడాల తన్వి, అవ్వారి దుర్గ అక్షర, వాలీబాల్ అండర్-14లో వేమాల చరిత, బాలుర విభాగంలో వేముల ప్రదీప్, వేముల జస్వంత్, దూళ్ల బ్రహ్మం, అనుముల వరుణ్ కుమార్, కొండవీటి భువన్ సాయి ప్రతిభ చూపారని వివరించారు. మొత్తం 12 మంది రాష్ట్రస్థాయి జట్లకు ఎంపికైనట్లు చెప్పారు. ఎంపికైనవారితోపాటు వీరికి శిక్షణిచ్చిన అభు భాకర్, తిరుపతిరెడ్డిని పాఠశాల కరెస్పాండెంట్ గుత్తా కవితా రాములు ప్రత్యేకంగా అభినందించారు.

చిత్రకారుడు జింకా రామారావు ఇకలేరు

నివాళులర్పిస్తున్న గద్దె చలమయ్య, పిన్నమనేని పాములయ్య తదితరులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రముఖ చిత్రకారుడు, సీనియర్ జర్నలిస్టు, సత్తెనపల్లి వాసి జింక రామారావు (76) శుక్రవారం సాయంత్రం మరణించారు. రామారావు గత నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం అంత్యక్రియలు నిర్వహించగా ఆయన భౌతికకాయాన్ని పలువురు పట్టణ ప్రముఖులు సందర్శించి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఫోన్ ద్వారా రామారావు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. రామారావు భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉండగా భార్య ఐదేళ్ల క్రితం మృతి చెందారు.

రామారావుకు చిన్ననాటి నుండి బొమ్మలు వేయడం పట్ల ఆసక్తి చూపడంతో కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుల నుండి మరింత ప్రోత్సాహం లభించింది. దీంతో బొమ్మలు వేయడంలో మరింత ఆసక్తి పెంచిన రామారావు అర్థవంతమైన చిత్రాలు వేయడంతోపాటు వాటిని ప్రదర్శనకు ఉంచేవారు. సత్తెనపల్లిలో రమణా స్టూడియో పేరుతో ఒక స్టూడియోను నిర్వహిస్తూ ఫొటోగ్రాఫర్‌గా, చిత్రకారునిగా స్థిరపడ్డారు. మూడు దశాబ్దాలు పత్రికా విలేకరిగా పని చేశారు. ఆయన వేసిన రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి పుస్తకంలోని పద్యాలకు అనుగుణంగా ఆయన వేసిన చిత్రాలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు లభించింది. ప్రముఖ సంస్థల నుండి సత్కారాలు, అవార్డులు అందుకున్నారు. అభ్యుదయ కళాపరిషత్ వారి నుండి 'చిత్రకళా ప్రవీణ్' అవార్డు, 2017లో అమరావతి రాజధాని ప్రకటించిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి సన్మానం, సినీ నటులు బ్రహ్మానందం నుండి సన్మానం, 2017లో టాటా ఫవర్ వారి నుండి న్యూఢిల్లీలో సన్మానం, 2019లో న్యూఢిల్లీలో మీడియా 24/7 వారి నుండి 'భారత సమాజరత్న' అవార్డులు పొందారు.



పలువురి సంతాపం

రామారావు భౌతికకాయాన్ని శనివారం పలువురు సందర్శించి నివాళు లర్పించారు. వీరిలో ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య ,పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు కట్టా శివదుర్గారావు, అనుముల వీరబ్రహ్మం, సీనియర్ ఫొటోగ్రాఫర్ గంగారపు వెంకట రావు, వైసిపి నాయకులు చలంచర్ల సాంబశివరావు, మున్సిపల్ కౌన్సిలర్లు ఉన్నారు. ఆయన మృతికి సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ సంతాపాన్ని తెలిపారు. సంతాపం ప్రకటించిన వారిలో పద్మశ్రీ డాక్టర్ కన్నెగంటి బ్రహ్మానందం, సత్తెనపల్లి న్యూస్ పత్రిక ఎడిటర్ మారూరి పుల్లారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ నందా సాంబశివరావు, గంగారపు వెంకట్రావు, బిట్రా వేదాద్రి, టిపి కల్యాణరావు, ఉల్లం శేషగిరిరావు, ఎం.లింగారెడ్డి, జి.రంగా రావు, డాక్టర్ పరశురామయ్య, డాక్టర్ జి.విజయసారధి, డాక్టర్ కిరణ్ కుమార్, సిహెచ్ పెంచలరెడ్డి, పివి మురళి కిషోర్, జి.వేణుగోపాల్, జి.అమర్‌నాథ్ ఉన్నారు.

ప్రజల మనిషి కంటే రంగారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రజల కోసం నిరంతరం పనిచేసిన కంటే రంగారావు ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. శనివారం రాత్రి మంగళగిరి సిపిఎం కార్యాలయంలో కంటే రంగారావు 38వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వివి జవహర్లాల్ అధ్యక్షత వహించారు. రామారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మంగళగిరి ప్రాంతంలో కమ్యూనిస్టుల త్యాగాలు మరువలేనివి అని అన్నారు. అనేక ఉద్యమాలకు మంగళగిరి ప్రాంతం నిలయంగా ఉండేదని అన్నారు. మంగళగిరి ప్రాంత ప్రజల కోసం నిరంతరం కృషిచేసిన మహానీయుడు కంటే రంగారావు అని అన్నారు. దేశంలో బిజెపి పాలనలో నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని విమర్శించారు. ధరలను నియంత్రించే పరిస్థితిలో బిజెపి లేదని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలకు ఉపాధి కల్పించే పరిస్థితిలో బిజెపి ప్రభుత్వం లేదని అన్నారు. జెమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను హరించేందుకు బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. మూడోసారి అధికారులకు వచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా మహిళలపై, దళితులపై దాడులు అత్యాచారాలు పెరిగిపోతున్నాయని అన్నారు. మరి ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కువగా జరుగుతున్నాయని విమర్శించారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ భారతదేశంలో గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం తగ్గించడం లేదని విమర్శించారు. ఈ విధానాలపై ఈనెల 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు దేశవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక, మద్యం పాలసీల్లో తేడా ఏమీ లేదని అన్నారు. ఉచిత ఇసుక ఇస్తామని చెప్పి ప్రస్తుతం రూ.7000 పైగా ట్రాక్టర్ కొనాల్సి వస్తుందని అన్నారు. మద్యాన్ని ఆదాయ వనరుగా టిడిపి కూటమి చూస్తుందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వానికి, టిడిపి కూటమి ప్రభుత్వానికి తేడా ఏమీ లేదని విమర్శించారు.రూ. 6000 కోట్లకు పైగా విద్యుత్ చార్జీలను కూటమి ప్రభుత్వం పెంచిందని అన్నారు. చార్జీలు తగ్గిస్తామని చెప్పి తగ్గించకపోగా పెంచడం దారుణమైన అన్నారు. ఈ సమస్యలపై నిర్వహించే ఉద్యమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మంగళగిరి ప్రాంతంలో 22,000 మందికి పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని మంత్రి లోకేష్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ మంగళగిరి ప్రాంతంలో పేద ప్రజల కోసం కంటే రంగారావు చేసిన సేవలను వివరించారు. అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ఈ ప్రాంతంలో సిపిఎం అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ మంగళగిరి పట్టణంలో ఇల్లు లేని పేదలను సమీకరించి అనేక కాలనీలా ఏర్పాటుకు ఆయన చేసిన ఉద్యమాలను వివరించారు. సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, ఎం రవి, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, తాడేపల్లి సిపిఎం పట్టణ కార్యదర్శి బి వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకురాలు బి కోటేశ్వరి, తాడేపల్లి రూరల్ మండలం కార్యదర్శి డి వెంకట్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టి శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి షేక్ జానీ బాషా, స్టాలిన్, లెనిన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. తొలుత కంటే రంగారావు చిత్రపటానికి సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు పూలమాలవేసి నివాళులర్పించారు.

కంటే రంగారావు సంస్మరణ సభలో మాట్లాడుతున్న పాశం రామారావు

రాష్ట్రస్థాయి టెన్నిస్‌లో గుంటూరు విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కాకినాడలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన అంతర్ జిల్లాల టెన్నిస్ చాంపియన్ షిప్‌లో అండర్ 14 విభాగంలో భారత్‌పేటలోని గుంటూరు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి కె.విన్సెంట్ ప్రథమ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా శనివారం విన్సెంట్‌ను పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్‌ఎం జె.సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

వ్యాయామంతో ఆరోగ్య సమస్యలు దూరం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

యోగా, వ్యాయామం ద్వారానే అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చునని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. ప్రపంచ సంతానసాఫల్య దినోత్సవం సందర్భంగా గుంటూరు నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో సంతానరాహిత్యంపై అవగాహనకు 5 కిలోమీటర్ల వాకథాన్ నిర్వహించారు. ర్యాలీని స్థానిక ఎల్‌విఆర్ క్లబ్ వద్ద గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రారంభించారు. పలువురు నర్సింగ్ కాలేజి విద్యార్థినులు, నోవా ఐవీఎఫ్ సిబ్బంది, వైద్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారంతా 5 కిలోమీటర్ల పాటు నడిచి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ యోగ, వ్యాయామం చేయాలని పిలుపునిచ్చారు. నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీలో సంతానసాఫల్య నిపుణురాలు డాక్టర్ పి.వి. నిఖిత మాట్లాడుతూ సంతానరాహిత్యం అనేది కేవలం నగర వాసులకే కాకుండా చిన్న పట్టణాలకు చెందిన వారికి కూడా ఉత్పన్నం అవుతుందన్నారు. ఈ సమస్య పురుషులు, మహిళల్లో ఎవరికైనా రావచ్చు అన్నారు. ప్రస్తుతం 30 శాతం మందికి సంతానరాహిత్య సమస్యలు ఉంటున్నాయని తెలిపారు.గుంటూరు జోసెఫ్ నర్సింగ్ కాలేజి ప్రిన్సిపాల్ మిస్ విక్టోరియా, డాక్టర్ నూతక్కి సుజాత, డాక్టర్ అర్చనలను ఈ సందర్భంగా సత్కరించారు.

ర్యాలిని ప్రారంభిస్తున్న గల్లా మాధవి

పోటీ పరీక్షలకు పుస్తకాలు అందుబాటులో ఉంచండి

ప్రజాశక్తి-తాడేపల్లి : పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు కావలసిన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి సుబ్బరత్నమ్మ కోరారు. శనివారం తాడేపల్లిలోని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న గ్రంథాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయానికి పాఠకులను ఇంకా అధిక సంఖ్యలో వచ్చే విధంగా చూడాలని గ్రంథాలయ అధికారి ఎస్కే నాగూర్ భాషను కోరారు. దేవాలయం లాంటి గ్రంథాలయాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని చెప్పారు. రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు.

సిజిజిబి ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు శనివారం ఉదయం వాకథాన్ నిర్వహించారు. ఈ వాక్ బ్రాడీపేటలోని బ్యాంకు ప్రధాన కార్యాలయం నుండి లక్ష్మీపురం వరకూ నిర్వహించారు. ఈ వాకథాన్‌లో బ్యాంకు ప్రధాన కార్యాలయం, ప్రాంతీయ కార్యాలంయం, వివిధ బ్రాంచిల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బ్యాంకు ప్రాంగణంలో సత్యనిష్టా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఛైర్మన్ కె.ప్రమోద్‌కుమార్ రెడ్డి, జనరల్ మేనేజర్ పి.మారుతీరామ్ విజిలెన్స్ ఇన్‌చార్జి ఇ.రాంబాబు, విజిలెన్స్ అధికారి ఎన్‌వి.విజయ్, గుంటూరు రీజనల్ మేనేజర్ సిహెచ్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

7న మెడికల్ రిప్స్ చలో విజయవాడ

ప్రజాశక్తి-గుంటూరు

లేబర్ కోడ్‌లు రద్దు చేసి, కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, తదితర సమస్యల పరిష్కారానికి నవంబర్ 7న చలో విజయవాడ కార్యక్రమంలో మెడికల్ రిప్రజెంటేటివ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అబ్దుల్ సలీమ్ పిలుపునిచ్చారు. శనివారం బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయంలో ఛలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో తెచ్చిన లేబర్ కోడ్స్ వల్ల కార్మికవర్గానికి ఎలాంటి ఉపయోగం లేకపోగా తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. 8 గంటల పనివిధానం రద్దు చేసి, 12 గంటల పనివిధానం తీసుకొస్తున్నారని, అలాగే కార్మిక సంఘాల ఏర్పాటు, కార్మిక హక్కులపై అనేక అంక్షలు ఉన్నాయన్నారు. ఇవి అంతిమంగా పెట్టుబడిదారులకే ఉపయోగం అన్నారు. చాలా రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేశాయని, మన రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి సిహెచ్.ఫణీంద్ర మాట్లాడుతూ మెడికల్ రిప్రజెంటేటివ్‌లను హైలీ స్కిల్డ్ లేబర్‌గా గుర్తించి, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఖచ్చితమైన పనివిధానం అమలు చేయాలని, సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ అమలు చేయాలని తదితర డిమాండ్లపై జరిగే ఛలో విజయవాడ కార్యక్రమంలో మెడికల్ రిప్రజెంటేటివ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లిఖార్జున, జిల్లా కోశాధికారి ఎన్.సీతారాం, జిల్లా ఆఫీసు బేరర్స్ వెంకటరత్నం, రియాజ్, అనిల్‌కుమార్, సాయి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎపిఎంఎస్‌ఆర్‌యు నాయకులు

మాట్లాడుతున్న డిఇఒ

టెన్త్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు కెరీర్ అవగాహన కార్యక్రమం విజ్ఞాన్ యూనివర్సిటీ సహకారంతో శనివారం గుంటూరు చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు భవిష్యత్తులో వారు వివిధ రంగాలలో స్థిరపడటానికి, వారికి ఏఏ కోర్సులు అనుకూలంగా ఉంటాయో తెలుసుకోవడానికి ఈఅవగాహన కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు.కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాల్లో తమ లక్ష్యాలను చేరుకునే విధంగా ఉపాధ్యాయులు కషి చేయాలని అన్నారు. సమగ్ర శిక్ష ఎపిసి విజయలక్ష్మి మాట్లాడుతూ విజ్ఞాన్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ దుర్గ, విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేసించుకునే విధంగా విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించారని, ఆకాశంలో సగమైన మహిళలు అని రంగాల్లో అభివద్ధి చెందడానికి పదవ తరగతి నుండే లక్ష్యాలు నిర్దేశించుకోవాలని అన్నారు. ప్రొఫెసర్ దుర్గ మాట్లాడుతూ పదో తరగతి నుండి విద్యార్థులు కష్టపడే తత్వం అలవర్చుకోవాలని అప్పుడే అనుకున్నది సాధించగలుగుతారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎం.డి. ఖాసిం, సమగ్ర శిక్ష ఏఎల్‌ఎస్ సి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

విజయవంతమైన వివా విద్యార్థుల ఆవిష్కరణలు

ప్రజాశక్తి - తెనాలి : విద్యార్థుల సృజనాత్మకతకు సాంకేతిక మేళవింపుతో వివా విద్యార్థులు జర్మనీ విద్యార్థులతో కలసి రూపొందించిన నూతన ఆవిష్కరణలను వివా పాఠశాల వేదికగా విజయవంతంగా ప్రదర్శించారు. మేక్థాన్ -2024లో భాగంగా జర్మనీకు చెందిన ఓం విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ బెర్నార్డ్ ఆధ్వర్యంలో వివా పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు, జర్మనీ న్యూరెంబర్గ్ నగరానికి చెందిన డ్యూరర్, మార్టిన్ బెహం పాఠశా లలకు చెందిన 13 మంది విద్యార్థులు మూడు బృందాలుగా ఏర్పడి రూపొందించిన మూడు అవిష్కరణలు బ్లైండ్ స్టిక్ (కళ్లులేని వారిని రహదారులపై అప్రమత్తం చేసే చేతికర్ర), ఎకో మోషన్ షూస్, (పల్స్ పెడల్)నాడీ వేగాన్ని అదుపులో ఉంచే సైకిల్ పెడల్ లను ముఖ్యఅతిథి, మాజీ డీజీపీ మాలకొండయ్య, ప్రముఖ పారిశ్రామిక వేత్త లావు నాగేశ్వరరావు, వివా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యపకుల సమక్షంలో ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాలకొండయ్య మాట్లడుతూ ప్రాజెక్ట్ ఆధారిత విద్య అనేది విద్యార్థులకు చాల అవసరమని, దాని ద్వారా విద్యార్థులు వాస్తవిక ప్రపంచాన్ని అధ్యయనం చేయగలుగుతారని తెలిపారు. మేక్ థాన్లో పాల్గొన్న విద్యార్థులను, సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు. లావు నాగేశ్వరరావు మాట్లడుతూ సజనాత్మకత, నైపుణ్యాభివృద్ధికి ఇటువంటి మేక్థాన్లు ఉ పయోగపడుతాయని తెలిపారు. ప్రొఫెసర్ డాక్టర్ బెర్నార్డ్ మాట్లడుతూ గత 6నెలలుగా విద్యార్థులు ఈ అవిష్కరణలకు కృషిచేస్తున్నారని చివరిగా ప్రాజెక్ట్ విజయవంతం సంతోషం కలిగించిందని తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపల్ చదలవాడ సరళ, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చొరవతో సైకిళ్లు

ప్రజాశక్తి–ఈపూరు

పూర్వ విద్యార్థుల చొరవతో బాలికలకు ఉచితంగా సైకిళ్లు శనివారం పంపిణీ చేసినట్లు బొగ్గరం జెడ్పి పాఠశాల హెచ్ఎం సిహెచ్ వీరప్పయ్య తెలిపారు. పాఠశాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే బాలికలకు సరైన రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు లింగా ఆంజనేయులు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన చొరవతో నరసరావుపేట రోటరీ క్లబ్ తరపున 10 సైకిళ్లను పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ మేకల వెంకట్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవస్థానం అభివృద్ధి కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి – దాచేపల్లి

మండలములోని భట్రుపాలెంలోని శ్రీలక్ష్మి నరిసింహస్వామి దేవస్థానానికి అభివృద్ధి కమిటిని శనివారం ఎన్నుకున్నారు. ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలోని అన్ని గ్రామ ప్రజలు పాల్గొని నూతన కమిటి ఎన్నుకొన్నారు. చైర్మన్‌గా వేముల నరేష్ (బుజ్జి), వైస్ చైర్మన్‌గా చల్లా సుబ్బలక్ష్మి, గౌరవ సలహదారులుగా ఎన్.నరిసింహరావు, భూక్యా బాలాజీనాయక్, సభ్యులుగా మరో 15 మంది ఎన్నికయ్యారు.

ఆలయాలకు కార్తీకమాసం తాకిడి

ప్రజాశక్తి – మాచర్ల రూరల్

కార్తీక మాసం సందర్భంగా మాచర్ల పట్టణంలో శివాలయాల్లో వేడుకలు ప్రారంభమయ్యాయి. శ్రీ గంగా పర్వతవర్ధనీ సమేత శ్రీ చింతల రామలింగేశ్వర స్వామి దేవాలయం(శ్రీరామప్ప)లో కలశ స్థాపన చేపట్టారు. అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ విధంగా కార్తీకమాసం ప్రతిరోజూ చేస్తామని ఆలక కమిటీ తెలిపింది. నగరేశ్వరస్వామి, ఇష్టకామేశ్వరస్వామి, శ్రీవాసవీ కన్యకపరమేశ్వరి అమ్మవారి దేవాలయం, శ్రీ అన్నపూర్ణమ్మ దేవాలయంలో, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుండి అభిషేకాలు జరిగాయి.

రైతుసేవా కేంద్ర సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి – క్రోసూరు

క్రోసూరు సబ్ డివిజన్ పరిధిలోని క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ, రాజుపాలెం, అమరావతి మండలాల్లో పనిచేస్తున్న రైతుసేవా కేంద్ర సిబ్బందికి క్రోసూరు–1 రైతుసేవా కేంద్రంలో శనివారం శిక్షణిచ్చారు. పల్నాడు జిల్లా వనరుల కేంద్రం, వ్యవసాయ ఉపసంచాలకులు ఎం.శివకుమారి మాట్లాడుతూ పంటల్లో వచ్చే కలుపు మొక్కలను సమర్థవంతంగా, సకాలంలో నిర్మూలించకపోతే దిగుబడుల మీద అధికంగా ప్రభావం చూపుతుందని, రైతులు కలుపు మొక్కల నివారణలో సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించాలని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమలకుమారి మాట్లాడుతూ విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడితే నేల ఆరోగ్యం దెబ్బ తింటుందన్నారు. ఎడిఎ వి.హనుమంతరావు మాట్లాడుతూ వరి, పత్తి పంటల్లో యాజమాన్య పద్ధతులను వివరించారు.

రెంటచింతల మండలం మంచికల్లులో..

ఈపూరు మండలం కొండ్రముట్లలో..

చిలకలూరిపేట మండలం గొట్టిపాడులో

రహదార్లకు మరమ్మతులు ప్రారంభం

ప్రజాశక్తి–రెంటచింతల

రాబోయే రోజులలో రోడ్లు శాశ్వత ప్రాతిపదికన వేస్తారని, అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. మండలంలోని మంచికల్లులో 'మిషన్ పాత్ హోల్ ఫ్రీ ఎ.పి' కార్యక్రమం కింద రహదారుల మరమ్మతులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డితో కలిసి కలెక్టర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి స్థల సేకరణ కోసం ఆర్‌డిఒను ఆదేశించామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి వచ్చే వారం నుండి ప్రత్యేక రెవిన్యూ సదస్సు ఏర్పాటు చేస్తామన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం కింద లబ్ధిదార్లు బుక్ చేసుకున్న గ్యాస్ ఇంటికి చేరిన 48 గంటల్లో నిధులు వారి ఖాతాల్లో జమవుతాయన్నారు. అర్హత ఉన్నవారు పించన్లు, దీపం పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల నకరికల్లు , ఒప్పిచర్ల రోడ్డు ప్రారంభం అయిందన్నారు. రాష్ట్రంలో 13 రోడ్లు మంజూరు చేస్తే ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు కృషితో పల్నాడుకు 4 రోడ్లు మంజూరైనట్లు చెప్పారు. ఇందుకుగానురూ.117.70 కోట్లు మంజూరయ్యాయన్నారు. మంచికల్లులో 3 కిలోమీటర్ల మరమ్మతులకు రూ.50 లక్షలు కేటాయించారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ మురళీకృష్ణ ఆర్ అండ్ బి ఇఇ రాజా నాయక్, డిఇ రమణ, ఏఈలు యూసఫ్, సుబ్బారావు, సర్పంచ్ జి.పుల్లారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి – సత్తెనపల్లి రూరల్

వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో రహదారులను గుంతలుగా చేసి ఎంతోమంది మరణానికి కారణమైందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. సత్తెనపల్లి మండలం పాకాలపాడులో రూ.10 లక్షలతో ఆర్ ఆడ్ బీ రోడ్డు మరమ్మతుల పనులను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. వచ్చే ఐదేళ్లలో సత్తెనపల్లి నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. టిడిపి మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు, ఎ.సాంబయ్య, కె.సత్యనారాయణ,

ఎం.రామచంద్రరావు, డి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి–చిలకలూరిపేట

మండలంలోని గొట్టిపాడులో రహదారుల మరమ్మతు పనులను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శనివారం ప్రారంభించారు. రూ.35 లక్షలతో ఆర్‌అండ్‌బీ రోడ్లకు మరమ్మతులతోపాటు రూ.7.50 లక్షలతో సీసీ రహదారులు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపికి ఇంకా ఓటేసేవారుంటే అభివృద్ధి వద్దని చెప్పడమే అవుతుందని, ఫ్యాన్ గుర్తుకు ఇంకా ఓటేస్తున్నారంటే వారి విజ్ఞతకే వదిలేస్తామని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ప్రభుత్వం 10–15 ఏళ్లుంటే గ్రామాలన్నీ సస్యశ్యామలం అవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వంలో పొత్తులో ఉన్నందున నిధులు వస్తున్నాయని, లేకుంటే సిసి రోడ్లకు కూడా డబ్బులుండేవి కాదని అన్నారు.

ప్రజాశక్తి–ఈపూరు

జగనన్న ఇంటి స్థలాల పేరుతో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పనికిరాని స్థలాలను పేదలకు అంటగట్టి భారీ దోపిడీకి పాల్పడ్డారని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆరోపించారు. మండలంలోని కొండ్రముట్లలో కొండ్రముట్ల నుండి దుర్గి రోడ్డులో రూ.50 లక్షలతో తారు రోడ్డు మరమ్మతులను మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి పాలనలో శ్మశానలు, వాగులు, అటవీ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వటంతో ఇంటి నిర్మాణానికి ఎవరు ముందుకు రావడం లేదన్నారు. ఐదేళ్లలో రాష్ట్రమంతా రోడ్లు ఛిద్రమై ప్రజలు అనేక అవస్థలు పడుతుంటే ఒక్క గుంత పూడ్చలేదని, ప్రమాదాల బారిన పడి అనేకమంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కాంట్రాక్టర్లకు వైసిపి ప్రభుత్వం రూ.600 కోట్లు బకాయిలు చెల్లించకపోవడంతో పనులు చేసేందుకు ముందుకు రావడం లేదన్నారు. సిఎం చంద్రబాబు రాష్ట్రంలోని తారు రోడ్ల మరమ్మతులకు రూ.826 కోట్లు మంజూరు చేశారన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రభాకరరావు, ఆర్ అండ్ బి ఇన్‌ఛార్జి ఎఇ నవ్య, టిడిపి మండల అధ్యక్షులు బాలయ్య, నాయకులు ఆర్.జగ్గారావు, పి.నాగేశ్వరరావు, ఎ.కోటేశ్వరరావు, బి.రామయ్య, ఎ.ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి–పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని బాలయ్య నగర్, ఎన్.జి.ఓ కాలనీ, 60 అడుగుల రోడ్డు, మండలంలోని పెట్లూరివారిపాలెం, లింగంగుంట్లలో రోడ్ల మరమ్మతులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బుగ్గవాగు నుండి మాచర్లకు త్వరలోనే తాగునీరు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి– మాచర్ల

అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. స్థానిక నెహ్రూనగర్‌లోని టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ఐదేళ్ళలో నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధీ జరగలేదన్నారు. త్వరలోనే బుగ్గవాగు నుంచి మాచర్లకు తాగునీరు అందిస్తామన్నారు. మేజర్, మేనర్ కాల్వలు మరమ్మతులు నోచుకోక, పొలాలకు నీరందకు రైతులు ఇబ్బందులు పడుతుంటే తక్షణం కాల్వల మరమ్మతులు చేయించా మన్నారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ఐదెకరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం మొదలు పెట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని భూ సమస్యల పరిష్కారం కోసం త్వరలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని హద్దులు ఏర్పాటు చేస్తామన్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయలేకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా దూరంగా ఉంటానని ఓ ప్రశ్నకు బదులుగా స్పందించారు. వరికపూడిసెల ప్రాజెక్టు పనులు ప్రారంభించి ఏడాదిలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 61 మందికి రూ.60.80 లక్షలు సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. టిడిపి పట్టణ అధ్యక్షులు కె.దుర్గారావు, వై.కేశవరెడ్డి, కె.సైదయ్య, ఎస్.యలమంద, కె.అనిల్ పాల్గొన్నారు. మాచర్ల మండలం కొత్తపల్లికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు నేరేటి వెంకటరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో ఎమ్యెల్యే పాల్గొని నివాళులర్పించారు. మాచర్ల పట్టణంలోని సొసైటీ కాలనీలోని శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి అమ్మవారి దేవాలయంలో మహా అన్నదానాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం పట్టణంలోని శ్రీశైలం రహదారిలో గల శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించారు.

సమన్వయంతో పని చేయాలి

ప్రజాశక్తి – నూజెండ్ల : ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివద్ధి సాధ్యమని ఎంపిపి ఎం.జయరాంరెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యలపై చర్చించడానికి జరిగే సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడం తగదన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో జెడ్‌పిటిసి జె.సుబ్బులు రామయ్య, ఎంపిడిఒ పి.ఉమాదేవి, తహశీల్దార్ రమేష్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి పుష్పేంద్ర, పశువైద్యాధికారి శివాజీ, ఏపీఓ ఆంజనేయరాజు, పంచాయతీరాజ్ ఏఈ అల్లాభక్షు, ఎలక్ట్రికల్ ఏఈ సుధాకర్, హౌసింగ్ ఏఈ యలమంద పాల్గొన్నారు.

200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వాలి

చేనేత కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి - మంగళగిరి

చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత కరెంటుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే శివ దుర్గారావు, పి బాలకృష్ణ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తామని ఆగస్టు 7 న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఆ తర్వాత వారం రోజులకు ఉచిత కరెంటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చానని ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఆ ప్రకటన చూసిన చేనేత కార్మికులు దరఖాస్తులు పూర్తిచేసి కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ కార్యాలయంలో అధికారులకు ఇచ్చారని, ఇంతవరకు విచారణకు రాలేదని, అదేమని అడిగితే జీవో రాలేదు అని అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. అక్టోబర్ రెండవ తేదీ గాంధీ జయంతి సందర్భంగా ఆయన జీవో విడుదల చేస్తారని చేనేత కార్మికులు ఎదురు చూశారని వారు తెలిపారు. ఆయన జీవో రాలేదని నవంబర్ ఒకటో తేదీన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా జీవో ఇస్తారని ఎదురుచూసిన చేనేత కార్మికులకు నిరాశే మిగిలిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

అమరావతి రోడ్డులో ఆక్రమణల తొలగింపు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

ఆక్రమణలు తొలగింపును పరిశీలిస్తున్న కమిషనర్

నగరంలో రోడ్లు, డ్రైన్ల మీద ఆక్రమణలను దశలవారీగా తొలగిస్తామని, అమరావతి రోడ్‌కు ఇరువైపులా ఆక్రమణలను స్పెషల్ డ్రైవ్ చేపట్టి తొలగిస్తున్నామని, వెంటనే పూడిక కూడా తీయాలని పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం కమిషనర్ లాడ్జి సెంటర్ నుండి హెూసన్నా మందిరం వరకు చేపట్టిన డ్రైన్, రోడ్ ఆక్రమణల తొలగింపును పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. నగరంలో ఆక్రమణల తొలగింపునకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిఈఈ రమేష్‌బాబు, టిపిఎస్ సత్యనారాయణ, ఏఈ చైతన్య, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

బిఎల్‌ఒలకు దరఖాస్తుదారులు సహకరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్న ఓటర్ల దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలనకు బిఎల్‌ఓలు ఆదివారం నుండి వస్తారని, దరఖాస్తుదార్లు బిఎల్‌ఓలకు తమ చిరునామా, విద్యార్హత వంటి అవసరమైన పత్రాలు అందించి సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఎల్‌ఓలకు దరఖాస్తు ప్రకారం సమగ్ర వివరాలు అందించకుంటే సదరు దరఖాస్తు రిజెక్ట్ చేసే అవకాశం ఉందని, తప్పనిసరిగా అన్ని వివరాలు ఇవ్వాలన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న చైర్పర్సన్ తాడిబోయిన రాధిక

పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పురపాలక సంఘం పరిధిలో పారిశుధ్య పనులపై తెనాలి మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారులతో కలసి శనివారం 1, 3, 9 వార్డుల్లో శానిటేషన్ వర్క్స్ పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పారిశుధ్య కార్మికులతో కాల్వలో పేరుకుపోయిన చెత్తా చెదారాలను తొలిగించారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి, ఎంహెచ్ఒ డాక్టర్ హెలెన్ నిర్మలా టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తులసి సీడ్స్ వితరణ

నేడు కర్నూలులో ఉపకార వేతనాలు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు : కష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ - గుంటూరు, రోపా - కర్నూలు వారి సంయుక్త ఆధ్వర్యంలో చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 160 మంది పేద విద్యార్థులకు నేడు ఉదయం 10 గంటలకు కర్నూలులోని రావూరి గార్డెన్ ఫంక్షన్ హాల్లో రూ.7.50 లక్షల ఉపకార వేతనాలు పంపిణీ చేయనున్నట్లు తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్రప్రభు తెలిపారు. ఇందులో రూ.3.75 లక్షలు తులసి సీడ్స్ వారు కష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలెజ్డ్ ద్వారా పేద విద్యార్థులకు అందిస్తున్నారన్నారు.

6న పసుపు దువ్వ వేలం

ప్రజాశక్తి - దుగ్గిరాల : స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో 6వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు పసుపు దువ్వ వేలం పాటలు నిర్వహించనున్నట్లు యాడ్ సెలెక్షన్ గ్రేట్ సెక్రటరీ శ్రీనివాసరావు తెలిపారు. వేలం పాటలో పాల్గొను వారు రూ. రెండు వేలు ధరావత్తు చెల్లించి పాల్గొనవలసి ఉంటుందని ఆయన తెలిపారు.

'నిత్య పద్య కుసుమం' గ్రంథావిష్కరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : తెనాలి సహజ కవి డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు రూపొందించిన కార్తీకమాసం నిత్య పద్య కుసుమం గ్రంధాన్ని వాసవి కన్యకాపరమేశ్వరి సత్రం కమిటీ అధ్యక్షులు నూకల వేణుగోపాలరావు శనివారం ఆవిష్కరించారు. కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆవిష్కరించిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, గ్రంధి వెంకట విశ్వేశ్వరరావు, మద్దాల శేషాచలం, ఉప్పల వరదరాజులు, పొన్నపల్లి గోపాలకష్ణమూర్తి, ఈఎల్వీ అప్పారావు, కె సుబ్రహ్మణ్యం కె శ్రీనివాసరావు, జి రామకృష్ణ, ఆర్ జగదీష్ చంద్రశర్మ తదితరులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సాయం

ప్రజాశక్తి - చేబ్రోలు

అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న చేబ్రోలు గ్రామానికి చెందిన జంపాని సురేష్‌కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 3,04,409 చెక్కును నరేంద్ర కుమార్ శనివారం అందజేశారు . ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చు పెట్టి చికిత్స చేయించుకున్నామని సహాయం కోసం ఎమ్మెల్యే నరేంద్ర కుమార్‌ని అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, కృతజ్ఞతలు తెలియజేశారు.

జానకి దేవిని అభినందిస్తున్న సగర సంఘం నాయకులు

టిటిడి బోర్డు సభ్యులు జానకిదేవికి అభినందనలు

ప్రజాశక్తి - మంగళగిరి

తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా నూతనంగా నియమితులైన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవిని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శనివారం స్థానిక సగర సంఘం నాయకులు కలిసి అభినందించారు. నాయకులు జానకి దేవిని శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. ఇటీవల రాష్ట్ర పద్మశాలియా కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నందం అబద్ధయను కూడా వారు సత్కరించారు. అనంతరం సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బీసీ మహిళ అయిన జానకి దేవికి అత్యున్నతమైన టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా నియమించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సగర సంఘం నాయకులు జూట్రు ఏడుకొండలు, గండికోట అచ్చయ్య, రాజారావు, కలవకోల్లు గోపి, రెడ్డి సుబ్బారావు, ముద్రబోయిన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పెదనందిపాడు : పెదనందిపాడులో రోడ్ల మరమ్మతు పనులు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు శనివారం ప్రారంభించారు. మౌలిక వసతుల కల్పనలో తమ ప్రభుత్వం ముందు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నరేంద్ర టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు రావి శివరామకృష్ణయ్య, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు చాగంటి సత్యహర్ష, జిల్లా ఉపాధ్యక్షుడు జంపని హనుమంత రావు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుమీద గుంటలను పూడుస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

120 మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో, కంటి ఆపరేషన్లు చేయించుకున్న 120 మంది కి ఈరోజు శనివారం పెదనందిపాడు లో కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెదనందిపాడు మాజీ ఎంపీపీలు నర్రా బాలకష్ణ, ముద్దన నగరాజకుమారి, ముద్దన రాఘవయ్య, పోపూరి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఉపయోగాలు

ప్రజాశక్తి - కొల్లిపర : ప్రకృతి వ్యవసాయం మన సంస్కృతిలో భాగమని జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కొల్లిపర మండలంలోని అత్తోట గ్రామంలో గల భూమి భారతి కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారులకు ఉద్యాన శాఖ అధికారులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నున్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో నాణ్య మైన పంట దిగుబడి పొందవచ్చునని తెలియజేశారు పంటలకు క్రిమిసంహారిక మందులను వాడవద్దని వాటి వలన దుష్ప్రభావాల గురించి ఆయన తెలిపారు తొలుత ప్రకతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి ప్రకృతి వ్యవసాయం 9 సార్వత్రిక సూత్రాలను అధికారులకు వివరించారు. భూమి భారతి వ్యవస్థాపకులు బాపయ్య ప్రకృతి వ్యవసాయం వలన ఉపయోగాలను గురించి తన అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో ఏ డి ఏ సునీత, వ్యవసాయ శాఖ అధి కారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు

వెటరన్ క్రీడల్లో గుంటూరు క్రీడాకారుని ప్రతిభ

800 మీటర్ల పరుగులో బంగారు పతకం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మహారాష్ట్రలోని నాసిక్‌లో అక్టోబరు 23 నుంచి 27 వరకు జరిగిన జాతీయ వెటరన్ స్పోర్ట్సు అండ్ గేమ్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో గుంటూరు బ్రాడీపేటకు చెందిన వృద్ధ క్రీడాకారుడు పి.జైహింద్ గురూజి ప్రథమ స్థానం సాధించారు. 100 మీటర్ల నుంచి 800 మీటర్ల వరకు నిర్వహించిన పరుగు పందెంలో ప్రతి పోటీలోనూ ఆయన మొదటి స్థానం పొందారు. 800 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించారు. 800 మీటర్ల పరుగును ఆయన 4.53 నిమిషాల్లో పూర్తి చేసి మొదటి స్థానం పొందారు. దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరు కాగా గుంటూరుకు చెందిన జైహింద్ గురూజి అసాధారణ ప్రతిభ కనబర్చారు. ఈమేరకు అసోసియేషన్ నిర్వాహకులు నాసిక్‌లో ఆయనకు గత నెల 27న బంగారుపతకాన్ని, సర్టిఫికెట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా జైహిందు గురూజిని శనివారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో పలువురు క్రీడాకారులు ఘనంగా సత్కరించారు. ఆయనతో పాటు ఆయన సతీమణికి కూడా సన్మానించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు తెనాలి విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రాష్ట్ర పోటీలకు ఎంపికైన షాహీరా

నవంబర్ 2న చిలకలూరిపేట ఎఎంజి జూనియర్ కళాశాలలో జరిగిన అండర్-19 నెట్ బాల్ పోటీలలో కొత్తపేట శ్రీ రావి సాంబయ్య పురపాలక బాలుర ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ షాహీర ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయని షేక్ మౌలాబి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు షాహీరా ఎంపికవ్వడం ఆనందంగా ఉందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు టి ప్రసాద కుమారి, కొడాలి గోవర్ధన తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లోనూ షాహీరా ప్రతిభ కనబరచాలని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించారు.

ప్రజాశక్తి దుగ్గిరాల : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని తాడిశెట్టి హర్ష అండర్ 14 రాష్ట్ర స్థయిలో జరిగే బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయని ఎస్ శోభా దేవి తెలిపారు. గతంలో అండర్ 17 విభాగంలో కూడా ఈ పాఠశాల విద్యార్థిని షేక్ నాజరీన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని మరియు పిడి పద్మ హర్షకు బహుమతి ప్రధానం చేసి రాష్ట్రస్థాయి పోటీలో గెలిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

మెప్మా సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ(మెప్మా) ద్వారా తెనాలి పురపాలక సంఘం కార్యాలయంలో శనివారం స్లమ్ లెవెల్ ఫెడరేషన్ రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా స్థాయిలో ఒకరోజు ఎస్జిహెచ్ ప్రొఫైలింగ్ యాప్ వాడుకపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కార్యక్రమానికి తెనాలి మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ విఎం లక్ష్మీపతి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గుంటూరు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయ ఐబి పద్మజ రిసోర్స్ పర్సన్ లకు ఫీల్డ్ వర్క్ పై అవగాహన కల్పించారు. సంఘాలు అలాగే సభ్యులు వివరములు ఆన్లైన్ ద్వారా చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో సియంయం జి విజయ కుమారి, సిఒ, ఆర్పి, డియిఒ లు పాల్గున్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు కిరణ్ తదితరులు

6న కలెక్టరేట్ వద్ద ధర్నా : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-గుంటూరు

విద్యారంగంలో సమస్యల పరిష్కారానికి నవంబర్ 6న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.సమీర్, కిరణ్ కోరారు. శనివారం బ్రాడీపేటలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని అన్నారు. విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు వెంటనే విడుదల చేయాలని, జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలని, డిగ్రీ విద్యార్థులకు మేజర్, మైనర్ సబ్జెక్టు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులకు మెస్‌చార్జీలను రూ.3000లకు పెంచాలని, మెడికల్ సీట్ల అమ్మకాలను వెంటనే ఆపాలని, 107, 108 జివోలను వెంటనే రద్దు చేయాలని కోరారు. గుంటూరు నగరంలోని కోడిగుడ్డు సత్రం హాస్టల్ వెంటనే ప్రారంభించాలని, కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులకు ఆదివారం, ఇతర ప్రభుత్వ శెలవు దినాల్లో కళాశాలలు నిర్వహించకుండా చూడాలని తదితర డిమాండ్లతో కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధర్నాలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ధర్నాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యశ్వంత్, ఉదయరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ అనురాగ్ పోలవరపు

టిసిటి సదస్సులో డాక్టర్ అనురాగ్ ప్రసంగం

ప్రజాశక్తి-గుంటూరు

వాషింగ్టన్ డిసిలో అక్టో బర్ 27 నుండి 30 వరకూ జరి గిన ట్రాన్స్ కాథెటర్ కార్డియో వాస్కు లర్ థెరప్యూటిక్స్ (టిసిటి) కాన్ఫరెన్స్‌లో గుంటూరు లలిత గ్రూప్ ఆఫ్ హాస్పి టల్స్‌లో ఎండో వాస్కులర్ ఇంటర్వెన్షన్ డైరెక్టర్ డాక్టర్ అనురాగ్ పోలవరపు పాల్గొని 'ఛాలెంజింగ్ ఇంటర్వెన్షన్ ఇన్ ఎ కేస్ ఆఫ్ లెఫ్ట్ హ్యాండ్ - అక్యూట్ లింబ్ ఇష్కీమియా - ఆర్డరీ ఇన్ ది షాడోస్' అనే అంశంపై మాట్లాడారని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.రాఘవ శర్మ తెలిపారు. టిసిటి -2024 థీమ్ 'ఇంటర్వెన్షనల్ మీన్స్ ఆఫ్ ప్రివెన్షన్' అని తెలిపారు. అంటే తొలి దశలోనే లక్షణాలు కనిపించని పేషెంట్లకు ముందస్తు ఇంటర్వె న్షన్ చేయటం ద్వారా వ్యాధిని నియంత్రించవచ్చున్నారు. సదస్సులో చెప్పిన సౌల్ అనే ట్రయల్ గురించి ప్రస్తావిస్తూ డయాబెటిక్ ఔషధమైన సెమాగ్లుటైడ్ టైప్-2 మధుమేహం, గుండెజబ్బులతో ఉన్న వారికి కార్డియోవాస్కులర్ రిస్కును గణనీయంగా తగ్గించింది అని డాక్టర్ అనురాగ్ వివరించారు. ఈ ఫేజ్3 ట్రయల్‌లో, సెమాగ్లుటైడ్ 14 ఎంజి రోజువారీ మోతాదు తీసుకున్న రోగులు ప్లేసిబోతో పోలిస్తే గుండెపోటు, పక్షవాతం వంటి ప్రధాన ప్రతికూల కార్డియో వాస్కులర్ ఈవెంట్లలో 14శాతం తగ్గింపును గుర్తించారన్నారు. పెరిఫెరల్ వాస్కులర్ డిసీజ్ చికిత్స సంబం ధించిన ఎస్ఐఆర్ఓఎన్ఎ ట్రయల్‌లో నూతన విధానాలను విస్తరించిందన్నారు. డ్రగ్ కోటెడ్ బెలూన్ అయిన సిరోలిమస్-కోటెడ్ బెలూన్‌లు, పాక్లిటాక్సెల్‌కోటెడ్ బెలూన్ల భద్రత, సామర్థ్యాన్ని నిరూపిం చిందన్నారు. వాల్యులర్ గుండె జబ్బులకు ఉదాహరణ అయోర్టిక్ వాల్వ్ స్టినోసిస్ వారికీ ఓపెన్ హార్ట్ సర్జరీ కాకుండా ఎండోవాస్క్యులర్ పద్ధతి ద్వారా అమర్చే విధానాల గురించి వివరించారు. సరికొత్త సాంకేతికత చికిత్సలైన ట్రాన్స్‌కాథెటర్ వాల్వ్ రీప్లేస్‌మెంట్, ట్రాన్స్ కాథెటర్ ట్రైకస్పిడ్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ గురించి ఫోకస్ చేశారు.

వరద బాధితులకు విజ్ఞాన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దాములూరు, చిలుకూరు గ్రామాల్లోని వరద బాధితులకు రూ.10 లక్షల విలువగల దుస్తుల కిట్లు పంపిణీ చేశామని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శని వారం తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ ఇటీవల వరదప్రాంతాల్లో ముంపునకు గురైన దాములూరులో 850 కుటుంబాలకు, చిలుకూరు గ్రామంలోని 400 కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశామన్నారు. బాధితులకు అందజేసిన దుస్తుల కిట్‌లో చీర, పంచ, 2టవళ్లు, దుప్పట్లు పెట్టి పంపిణీ చేశామన్నారు. ఈదుస్తుల పంపిణీ కార్యక్రమంలో యూనివర్సిటీకి చెందిన 400 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నార న్నారు. విద్యార్థులను ఇటువంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యు లను చేయడం ద్వారా వారిలో సేవా గుణం, సామాజిక బాధ్యత పెరుగు తుం దన్నారు. వరద సహాయక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థు లను విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ, తదితరులు అభినందించారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న విద్యార్థులు

ఇంటా బయటా అసంతృప్తి

అధికారంలోకి ఐదు నెలలు కూడా పూర్తికాకుండానే టిడిపి కూటమి ప్రభుత్వం స్వపక్షం నుంచి వ్యతిరేకత ఎదుర్కొంటోంది. సాధారణ, మధ్య తరగతి ప్రజల్లో వచ్చే సహజ వ్యతిరేకత కన్నా టిడిపి, జనసేన కార్యకర్తల నుంచి కూటమి ఎమ్మెల్యేలపై అసంతృప్తి పెరుగుతోంది. కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల ప్రధాన అనుచరులు అసాధారణ రీతిలో వ్యవహరిస్తున్నారు. పలువురు వ్యాపా రులు, నిర్మాణ దారులను సైతం అధికారుల ద్వారా ఫలానా వారిని కలిసి రండి అంటూ హకుం జారీ చేయడం టిడిపి ద్వితీయ శ్రేణి నేతలకు మింగుడు పడటం లేదు. అంతేగాక పార్టీ విజయం కోసం కృషి చేసిన వారిని పక్కన పెట్టి ఎవరు కాసులు ఇస్తే వారికి సహకరించే పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయన్న ఆరోపణలు బలంగా విన్పిస్తున్నారు. ఒక్కో నియోజకవర్గంలో అంతర్గతంగా ఒక్కో పంచా యతీ జరుగుతోంది. కొంత మంది ఎమ్మెల్యేలకు ముఖ్య ఏజెంట్లుగా ఉన్న వారి తీరు చూసి టిడిపి కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతలు ఔరా...అంటున్నారు. గతంలో తాము వైసిపి ప్రభుత్వ హయంలో కూడా ఈ పరిస్థితులు చూడలేదని కొంత మంది నాయకులు వాపోతున్నారు. ప్రధానంగా మద్యం, ఇసుక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని సిఎం చంద్రబాబు పదే పదే హెచ్చరిస్తున్నా పలువురు ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం మద్యం దుకాణాలు పొందిన వారిలో కొన్ని నియోజకవర్గాలలో వైసిపికి చెందిన వ్యాపారులు ఉన్నారు. వీరితో మాత్రం సంబంధిత ప్రాంతాల్లో టిడిపి నాయకులకు వాటాలు ఫిక్స్ అయ్యాయని ప్రచారం జరుగుతోంది. కానీ టిడిపి, జనసేనకు చెందిన వారికి దక్కిన దుకాణాల విషయంలోనే వాటాలు, ఆధిపత్యంపై వివాదాలు ఏర్పడుతున్నాయి. ఈ అంశంలో వినుకొండ, తాడికొండ, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యేలు వివాదాలకు దూరంగా ఉన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వైసిపి హయంలో పెత్తనం చేసిన వారే టిడిపి ఎమ్మెల్యేల వద్ద మళ్లీ పెత్తనం చేయడాన్ని నియోజకవర్గ స్థాయి టిడిపి నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. జిల్లాలో ఇసుక సరఫరా మెరుగుపడలేదు. ఇసుక రవాణాపై అధికార పార్టీ నాయకుల ఆధిపత్యం కొనసాగుతోంది. అయితే గత కొన్ని రోజులుగా సరఫరా నిలిచిపోవడంతో వివాదాలు తాత్కాలికంగా సద్దుమణిగాయి. రేషన్ సరఫరాలో గత ప్రభుత్వంలో మాదిరిగానే అక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ప్రదానంగా గతంలో కార్డు దారుల నుంచి బియ్యం కొనుగోలు చేసే వ్యక్తులు మారాయి. మాఫియాలో వైసిపికి చెందిన వారి స్థానంలో టిడిపి వారు రంగ ప్రవేశం చేశారు. రేషన్ దుకాణాల విభజన చేస్తారన్న సమాచారంతో కొత్త వారికి దుకాణం కేటాయించాలంటే భారీగా లంచాలు డిమాండ్ చేస్తున్నట్టు తెలిసింది. రేషన్ సరఫరా లో గతంలో కొనసాగిన అక్రమాలు ఇప్పుడు కొనసాగు తున్నాయి. మరో వైపు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభించిన ప్రభుత్వం వెంటనే విద్యుత్ ఛార్జీల భారం మోపడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నాలుగు నెలలకు ఒక సిలిండరు ఉచితంగా ఇస్తూ నెలకు రూ.300 నుంచి రూ.600 వరకు పేద వర్గాలపై విద్యుత్ ఛార్జీల అదనపు భారం మోపుతున్నారనే

వీక్షణం

విమర్శలను ప్రతిపక్షాల నుంచి ప్రారంభం అయ్యాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 18 లక్షల మంది వినియోగదారులపై మరో సారి విద్యుత్ ఛార్జీల భారం పడనుంది. దీపావళి కానుకగా దీపావళి కానుక గా ఒక వైపు ఉచిత గ్యాస్ పథకం ప్రారంభిస్తున్న ప్రభుత్వం వెంటనే విద్యుత్ ఛార్జీల పెంపునకు పూనుకోవడం ప్రజల్లో అసంతృప్తి ఏర్పడింది. ఉచిత గ్యాస్ నుంచి ఏడాదికి ఒక్కో ఇంటి నుంచి రూ.2500 లబ్ధి చేకూరుస్తుండగా విద్యుత్ చార్జీల సర్దుబాటు రూపంలో ఒక్కో ఇంటికి రూ.5 వేల వరకు భారం పడనుంది. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తే లేదని చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో చెప్పిన మాటలను బేఖాతరు చేస్తూ ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపడాన్ని ఎలా సమర్ధించుకుంటామని కూటమి నాయకు లలో కూడా అంతర్గత చర్చ ప్రారంభం అయింది. వైసిపి హయంలో ట్రూ అప్ ఛార్జీల తో పాటు అదనపు సర్దుబాటు ఛార్జీల వసూ లును 'బాదుడే బాదుడు' అంటూ ఊరూవాడ అప్పటి ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం చేసిన కూటమి నాయకులు ఇప్పుడు మళ్లీ వైసిపి బాట లోనే పయనిస్తున్నారు. ఇదిలా ఉండగా కొన్ని నియోజకవర్గాల్లో టిడిపి, జనసేన మధ్య కూడా వివాదాలు నివురు గప్పిన నిప్పులా ఉన్నాయి. వైసిపి హయంలో అవినీతి పరులుగా ముద్ర వేసిన పవన్ కల్యాణ్ వారిని ఇప్పుడు బేషరతుగా జనసేనలోకి చేర్చుకోవ డాన్ని టిడిపి నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు.

(ఎ.వి.డి.శర్మ)

రూ.13.36 కోట్లతో జిల్లాలో రోడ్ల మరమ్మతులు : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమ ంలో భాగంగా గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలలో రోడ్లకు గుంతలు పూడ్చే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, గళ్లా మాదవి, నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడతూ గుంటూరు జిల్లాలో గుంతల రహిత రోడ్ల పనులు ప్రారంభించడం జరిగిందని, నగరంలో హిమాని జంక్షన్ నుండి వి జంక్షన్ వరకు ఆర్అండ్‌బి రోడ్లకు దాదాపు రూ.22 లక్షలు అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో ఆర్అండ్‌బి రోడ్లు ఫేజ్-1లో రూ.13కోట్ల 36 లక్షలతో అనుమతులు మంజూరు అయ్యాయ న్నారు. వీటిని 49 రోడ్లుగా ప్లాన్‌చేసి టెండర్లు పిలవడం జరిగిందన్నారు. మొదలు పెట్టిన పనిని సంక్రాంతిలోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అలాగే పంచాయితీ, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లకు ఫేజ్-2లో పనులు మంజూరు చేసి పనులు అప్పగించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఐదేళ్ల నుండి పట్టించుకోని రహదారులను లోటు బడ్జెట్ ఉన్నా ప్రజల సౌకర్యార్థం ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రధాన రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో ఇందులో గుంటూరు- మద్రాసు హైవేలో ఆరు కి.మీ మేర గుంతలు పూడ్చడం, అలాగే ఏటుకూరు లాంచెస్టర్ రోడ్డు నుండి మూడు బొమ్మల సెంటర్ వరకు రోడ్ల గుంతలు పూడ్చడం, ప్రధాన రహదారుల్లో గుంతలు పూడ్చడం జరుగుతుందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన కార్యక్ర మంలో ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో రూ.38 లక్షలతో వివిధ రోడ్లకు మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలో జిఎంసి పరిధిలో మూడు వేల పాట్‌హోల్స్ గుర్తించడం జరిగిందన్నారు. గుర్తించిన వాటిలో అంచనాలు తయారు చేసి, అనుమతులు మంజూరు అయిన తర్వాత డిసెంబర్ 15 నాటికి జీయంసీ పరిధిలోని పాట్ హోల్స్‌ను పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. ఇప్పటికే 500 గుంతలు పూడ్చినట్లు చెప్పారు. కార్యక్రమాలలో ఆర్అండ్ బి ఎస్.ఇ శ్రీనివాసమూర్తి, ఇ.ఇ విశ్వేశ్వర రెడ్డి, డి.ఇ చెన్నయ్య పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

మలినేనిలో 36 గంటల హ్యాకథాన్

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 1, 2వ తేదీలలో ఐటి మూడవ సంవత్సరం విద్యార్థినులకు మేక్‌స్కిల్డ్ కంపెనీ ఆధ్వర్యంలో 36 గంటలకు హ్యాక్‌థాన్ నిర్వహించారు. 2వ తేదీన హ్యాక్‌థాన్ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెఎల్‌టిబిఎ సిఈఓ బాబు హరికృష్ణ లంకా , మిల్ ట్రానిక్స్ కంపెనీ సిఈఓ లోకేష్ వంకా, మేక్‌స్కిల్డ్ సిఈఓ పి.మధు హాజరై విద్యార్థినుల ఇన్నోవేటివ్ ఐడియాలను పరిశీలించి, వారికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని నేటి సాంకేతిక రంగంలో పోటీ పరంగా వారి కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్‌ను డెవలప్ చేసుకొని మరిన్ని విభిన్న ఇన్నోవేషన్ ఐడియాలతో సొంత కంపెనీలు ప్రారంభించే దిశగా సాగాలన్నారు. మలినేని సంస్థల అధినేత డాక్టర్ మలినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ మహిళా ఇంజనీరింగ్ విభాగంలో మలినేని విద్యార్థులు వారి ఇన్నోవేటివ్ ప్రాజెక్టులతో మలినేనిని అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.అప్పారావు, డైరెక్టర్ డి.శ్రీనివాస్‌కుమార్, ఐటి హెడ్ కె.సునీత తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందచేస్తున్న అతిథులు